ప్రజాశక్తి
సోమవారం 23 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

రాజీవ్‌నగర్‌లో భూకబ్జా

- ఆరు ప్లాట్లను ఆక్రమించిన ఘనులు
- డిప్యూటీ మేయర్ దౌర్జన్యం చేస్తున్నారని బాధితుల ఫిర్యాదు
- బాలినేని వద్ద కూడా బాధితుల గోడు..
- పట్టించుకోని యంత్రాంగం
- పంచ్ ప్రభాకర్ వీడియోలకూ ఈ భూవివాదమే కారణం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాజీవ్‌నగర్ భూకబ్జా.. ఇటీవల తీవ్ర చర్చకు దారితీసింది. మున్సిపాలిటీ చట్టబద్ధంగా అప్రూవల్ చేసిన లేఅవుట్ అది. అందులో ఆరు ప్లాట్లను, పక్కనే ఉన్న 40 అడుగుల రోడ్డునూ సమీపంలోని భూయజమానిగా చెప్పుకునే ఒకరు ఆక్రమించారు. దీని విలువ సుమారు రూ.10 కోట్లకు పైమాటేనంటున్నారు. ఆ స్థలం తమదేనంటూ కొన్న వారిపై దౌర్జన్యాలకు దిగారు. ఆయనకు అండగా స్థానిక పాలకపక్ష కార్పొరేటర్ మరియు డిప్యూటీ మేయర్ మాధవరావు ఉన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

తమ ప్లాట్లను తిరిగి తమకు అప్పగించాలని కోరుతూ ప్రస్తుతం ఏర్పాటైన అధికారుల బృందానికి బాధితులు ఫిర్యాదు చేశారు. రెండ్రోజుల క్రితం జాయింట్ కలెక్టర్‌కూ ఫిర్యాదు చేశారు. దీంతో ఈ భూఆక్రమణ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. వాస్తవానికి పాలకపక్ష ముఖ్యనేతపై అమెరికాలో ఉన్న పంచ్ ప్రభాకర్ కూడా ఈ ప్లాట్ల ఆక్రమణలపైనే వీడియో విడుదల చేశారు. ఈ వివాదాన్ని పరిష్కారం చేయాలనే ఆలోచన పాలకపక్ష నేతలకూ రాలేదు. యంత్రాంగం కూడా దీనిపై స్పందించలేదు. రాజకీయాలు జరిగాయి. అందరూ మౌనంగా ఉండటంతో బాధితులు న్యాయస్థానాలను కూడా ఆశ్రయించాల్సి వచ్చింది.

భూ ఆక్రమణ ఎలా జరిగిందంటే..

రాజీవ్‌నగర్ ఇటీవల బాగా విస్తరించిన నగర ప్రాంతం. అక్కడ గది రూ.మూడున్నర లక్షల్లోనే ధర పలుకుతుంది. ఈ ప్రాంతంలోనే 1977 కాలంలో మంచాల వెంకటరామయ్య అనే వ్యక్తి వెంచర్ వేశారు. ఈ వెంచర్‌కు చట్టబద్ధంగా మున్సిపాలిటీ అనుమతి కూడా ఉంది. ఈ వెంచర్ సర్వే నెంబరు 305లో ఉంది. ఇందులో 1 నుంచి 6 సంఖ్య గల ప్లాట్లను పలువురు కొన్నారు. వారంతా ఎక్కడో ఉంటున్నారు. వరుసగా ఈ ప్లాట్లను రాగూరి అనిత, కర్న నాగిరెడ్డి, కర్న అనూరాధ, దివి పున్నారావు, వీరబల్లి జ్యోతి, డాకా రామచంద్రారెడ్డి తదితరులు కొన్నారు. రెండో నెంబరు ప్లాట్ ఇద్దరిపై రిజిస్టర్ అయ్యింది. వీరంతా వెంచర్‌ను అన్ని రకాలుగా పరిశీలించుకొని కొనుగోలు చేశారు. వీళ్ల నిజమైన యజమానులుగా ఉన్నారు.

హఠాత్తుగా ఆక్రమణకు దారితీసిన వైనం..

ఈ ప్లాట్లు ఇప్పటికీ ఖాళీగానే ఉంటున్నాయి.ఇందులో ఒకరు అమెరికాలో ఉన్నారు. ఇక్కడ వాళ్లు లేరని భావించి ఇదే అదునుగా చూసుకుని పక్కనే వెంచర్ వేసి స్థలాలను అమ్ముకుని ఓ వ్యక్తిని తెరపైకి తెచ్చారు.ఈయన పేరు దేవత ముసలారావు కుమారుడు కిషోర్‌గా బాధితులు చెబుతున్నారు. ఈయన వచ్చి ఆ ప్లాట్లు వేసిన స్థలం కూడా మాదేనంటూ ఓ రోజు దానికి మట్టితోలి చుట్టూ పెన్సింగు వేసే పనులకు దిగారు. సమాచారం తెలుసుకున్న యజమానులు వెళ్లి అడ్డుకున్నారు.ఈ స్థలం కూడా మాదేనంటూ అడ్డం తిరిగి యజామనులపై దౌర్జన్యం చేయసాగారు.ఈ వివాదంలో స్థానిక కార్పోరేటర్ తలదూర్చారు. ఆయనఅన్ని విధాలుగా ఆక్రమణదారుడికి సహకారం ▶ 2లో

కబ్జా చేసిన భూమి

సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

రాష్ట్ర సదస్సులో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

- పరిశోధనా రంగం అభివృద్ధి చెందకుంటే..

దేశ మనుగడే ప్రశ్నార్థకం

అధికారం అండగా ఇసుక దోపిడీ

- ఇసుక అక్రమ వ్యాపారంలో దండుకుంటున్న అధికారపార్టీ నేతలు
- కప్పం చెల్లింపుల్లో ముదురుతున్న వివాదాలు

గుండ్లకమ్మ నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక

ప్రజాశక్తి-అద్దంకి, బాపట్ల జిల్లా

అధికారమే అండగా జిల్లా అంతటా ఇసుక అక్రమ అమ్మకాలు యథేశ్చగా సాగుతున్నాయి. సముద్ర తీర ప్రాంతాలు కలిగి ఉన్న చీరాల, పర్చూరు, బాపట్ల, రేపల్లె నియోజక వర్గాల్లో, అద్దంకిలోని గుండ్లకమ్మ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇసుకను అక్రమార్కులు ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారు. పర్చూరు, చీరాల ప్రాంతాల్లో విస్తరించి ఉన్న రొంపేరు, పాత కాలువల్లో ఉండే నల్లమట్టిని కూడా పెద్దఎత్తున జెసిబిలు, ట్రాక్టర్లు, టిప్పర్లతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా తరలించుకెళుతున్నారు. ఇసుక, మట్టి అక్రమరవాణాలకు పాల్పడుతోంది అధికారపార్టీ నేతలు కావడంతో రెవెన్యూ, సెబ్, పోలీస్ యంత్రాంగం కూడా తమకు పట్టనట్లు వ్యవహరిస్తోంది. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిలో కప్పం చెల్లింపుల్లో వస్తున్న తేడాల కారణంగా దాడులు చేసుకునే వరకు వెళుతున్నారు. ప్రధానంగా అద్దంకి ప్రాంతంలో గుండ్లకమ్మ నుంచి చాలాకాలంగా ఇసుకను అక్రమ మార్గంలో తరలిస్తున్నారు. ఇక్కడ ఉన్న బ్రిడ్జికి ఇరువైపులా దాదాపు పది అడుగుల ▶ 2లో

విజయదశమి శుభాకాంక్షలు
నూతన ప్రారంభోత్సవ ఆహ్వానము
ఉపాస్
హార్ట్‌కేర్ సెంటర్
EMERGENCY ICU SERVICES
24h
CARDIAC CRITICAL CARE UNIT
(A Unit of UPAS
Super Speciality Hospital Pvt. Ltd)
తేది : సమయం :
23 సోమవారం
అక్టోబర్ 2023
ఉదయం 11.27
ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్
పాత రాజమ్మ గారి హాస్పిటల్ కాంపౌండ్
రామకూరి వారి వీధి, సంతపేట, ఒంగోలు
ఉపాస్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ప్రై.లి.
యాజమాన్యం మరియు సిబ్బంది

పోటాపోటీగా క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-దర్శి

వైఎస్సార్, బీఎస్సార్ మెగా క్రికెట్ టోర్నమెంట్ దర్శిలో ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 32 టీమ్‌లు పొల్గొనగా ఇప్పటికి మూడు టీమ్‌లు సెమీఫైనల్స్‌కు చేరాయి. మరో మూడు టీమ్‌లు ఆడుతున్నాయి. సెమీ ఫైనల్‌కు చేరిన టీమ్‌లు దర్శికి చెందిన గణేష్ వారియర్స్, సింహ లెవన్, కుంచేపల్లికి చెందిన అంజి పాంథర్స్ సెమీ ఫైనల్స్‌కు చేరాయి. ప్రస్తుతం చందు లెవన్స్ దర్శి, పాతౌన్ లెవన్స్ మార్కాపురం, బయ్యవరం టీమ్‌లు పోటాపోటీగా ఆడుతున్నాయి. వీటిల్లో గెలిచిన టీమ్ సెమీఫైనల్స్‌కు వెళుతుందని నిర్వాహకులు రాజశేఖర్ తెలిపారు. ఈ నెల 24వ తేదీన ఫైనల్స్ జరుగతాయని అన్నారు. గెలుపొందిన వారికి దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి రూ.లక్షా 11వేల 116, రెండో బహుమతి బసిరెడ్డిపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కీసరి రామ్‌భూపాల్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నపూస బాపిరెడ్డి రూ.60వేలు,

క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

మూడో బహుమతి మాజీ ఏఎంసీ చైర్మన్ కేవీ రెడ్డి రూ.40 వేలు, నాలుగో బహుమతి తాళ్లూరు మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి రూ.20 వేలు అందిస్తాంని తెలిపారు. టోర్నమెంట్ ఫీల్డ్ స్పాన్సర్స్ సారెడ్డి సుధాకర్‌రెడ్డి ఇస్తారన్నారు. క్రికెట్ టోర్నమెంట్ బూచేపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రాజీవ్‌నగర్‌లో భూకబ్జా

(మొదటిపేజీ తరువాయి)

అందించడంతోపాటు ఆయనే ఈ వివాదానికి సూత్రదారిగా ఉన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

1929 నుంచీ లింకు డాక్యుమెంట్లున్నాయి..

ఈ స్థలం తమదేననడానికి ఆక్రమణదారుల వద్ద ఎటువంటి ఆధారాలూ లేవు. కేవలం రాజకీయ అండదండలతోనే దౌర్జన్యాలకు దిగారని బాధితులు చెబుతున్నారు. 1929 నుంచి ఈ భూమి ఎవరెవరి పేర్లతో మార్పులు జరిగాయో పూర్తిస్థాయిలో లింకు డాక్యుమెంట్లు కూడా ఉన్నాయి.

వాటిని బాధితులు అధికారులకు కూడా చూపినా ఫలితం లేదు. ఎవరూ స్పందించలేదు. వెంచర్ వేసిన మంచాల వెంకటరామయ్యకు దండే నారాయణ అప్పట్లో విక్రయించారు. అన్ని లింకుపత్రాలూ ఉన్నాయి.

ఎమ్మెల్యే బాలినేని వద్దకూ ఈ వివాదం...

రాజీవ్‌నగర్ భూకబ్జా వివాదం మొదట్లో బాలినేని వద్దకూ చేరింది. ఆయన బిజీగా ఉండటంతో దానిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదు. వాస్తవానికి బాధితులు అందరూ వైసిపి మద్దతుదారులే.

ఆయన చుట్టూ తిరిగినా వారికి న్యాయం జరగలేదు. డిప్యూటీ మేయర్ జోక్యంతో దాన్ని సీరియస్‌గా తీసుకోలేదంటున్నారు బాధితులు. ఈ లోపు కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తేవడంతో వివాదం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

పంచ్ ప్రభాకర్ వీడియోలకూ ఇదే కారణం

ఒంగోలులో భూకబ్జాలపై అమెరికాలో ఉన్న పంచ్‌ప్రభాకర్ మాజీ మంత్రి బాలినేనిపైనా, డిప్యూటీ మేయర్ మాధవరావుపైనా ఒక వీడియో విడుదల చేశారు. అప్పట్లో అది సంచలనంగా మారింది.

ఆయన వీడియో విడుదల చేయడానికి కారణం బాధితుల్లో వీరబల్లి జ్యోతి అనే మహిళ పంచ్ ప్రభాకర్‌కు బంధువుగా ఉన్నట్లు సమాచారం.

తాజాగా జేసీకి ఫిర్యాదు

నకిలీస్టాంపులతో భూఆక్రమణల నేపథ్యంలో సిట్ ఏర్పాటు చేశారు. బాలినేని కూడా నిందితులందరినీ అరెస్టు చేయాలని వేయాలని పదేపదే చెబుతున్నారు. పలువురు బాధితులు ఇప్పటికే ఫిర్యాదులు చేశారు. దీంతో రాజీవ్‌నగర్ బాధితులు కూడా జేసీకి రెండ్రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. సోమవారం నాడు సిట్‌కూ ఫిర్యాదు అందజేస్తామని వెల్లడించారు. ఇప్పటికైనా తమ ప్లాట్లను తమకు అప్పగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

అధికారం అండగా ఇసుక దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

లోతుతో ఇసుకను తవ్వి తీస్తున్న కారణంగా బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంది. అయినా సరే ఇవేవీ పట్టని అక్రమార్కులు వందలకొద్దీ ట్రక్కుల ఇసుకను తరలిస్తున్నారు. గుండ్లకమ్మ నుంచి ఇసుక తరలింపునకు అనుమతులు పొందినట్లు చెబుతున్న సంస్థ వారు అద్దంకిలో మరొకరికి తవ్వకాలు జరుపుకునేందుకు ప్రైవేట్‌గా అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇలా తరలించే సమయంలో వారు ఏర్పాటుచేసుకున్న ప్రైవేట్ చెక్‌పోస్టుల వద్ద రశీదులు చూపించాల్సి ఉంది. దీంతో సదరు వాహనాలను సంస్థకు చెందిన వారు మధ్యలో తనిఖీలు చేస్తూ ఉంటారు. అలాంటి సమయాల్లో అక్రమ ఇసుక తరలింపు జరుపుతున్న వారి వద్ద తమకు చెందిన రశీదులు లేకపోతే సదరు వాహనాల్లో ఉన్న సిబ్బందిని అడ్డుకొని బంధించడం, శిక్షించడం చేస్తున్నారు. సదరు సంస్థకు చెందిన ప్రైవేట్ సైన్యం ఎన్ని అరాచకాలు చేసినా పోలీస్ యంత్రాంగం కూా ఎలాంటి చర్యలూ తీసుకునే పరిస్థితి ఉండటం లేదు. అద్దంకి మండలంలోని చిలకలేరు వాగు వద్ద శనివారం ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. ఇసుక తరలింపులో గుత్తేదారు సంస్థకు చెందిన వారు ఇద్దరు యువకులను మోకాళ్లపై కూర్చోపెట్టి దండిస్తున్న వీడియోలు బయటకు వచ్చాయి. మేదరమెట్లకు చెందిన వైసిపి నాయకురాలు టిప్పర్‌కు రూ.3 వేలు చెల్లించేలా ఒంగోలుకు చెందిన వారితో ఒప్పందం చేసుకొని ఇసుక తరలిస్తున్నారు. అయితే సదరు నాయకురాలి మనుషులు గుత్తేదారు సంస్థకు చెందిన బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు వెల్లడవడంతో సంస్థకు చెందిన వారు చిలకలేరు వద్దకు వచ్చి అక్కడ ఉన్న వారిపై దాడి చేశారు. ఇద్దరు దొరకగా వారికి బంధించి, కర్రలతో దాడి చేసినట్లు తెలిసింది. తమ మనుషులను బంధించినట్లు తెలుసుకున్న సదరు వైసిపి నాయకురాలు అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇలా దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దాడి చేసిన వారి సంస్థ నేతలు స్థానిక వైసిపి నాయకురాలి కంటే పార్టీలో బలవంతులు కావడంతో పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకునే పరిస్థితి లేదు.

దావా సమను
ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ నెంబర్398/2021

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెప్ బై చీఫ్ మేనేజర్
మెయిన్ బ్రాంచ్ ఒంగోలు ...ప్లైంటిఫ్
వర్సెస్
షేక్ మునీర్ భాష ...డిఫెండెంట్
To
షేక్ మునీర్ భాష తండ్రి మస్తాన్ వలీ
ప్లాట్ నెంబర్ 218, సురక్ష ప్యారడైజ్ ఫేజ్.1
మంగమూరు డొంక ఒంగోలు.2

మీపై వాది బ్యాంకు వారు బాకీని రాబట్టుకొనుటకు పై నెంబర్ దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేది 03.11.2023కి వాయిదా వేసినారు వాయిదా రోజున ఉదయం 10:30 కి పై కోర్టులో స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలసినది లెని యెడల మీ పరొక్షమున తీర్మానించబడునని తెలియపరచ డమైనది కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది 03.11.2023

ఇట్లు
R.V.S. భరద్వాజ
వాది తరపు న్యాయవాది
మంగమురు డొంక ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు లో ఒంగోలు
IA NO 696/2023
AS NO100/2013
Between:
మన్నం వెంకటేశ్వర్లు (డైడ్)మరియు ఇతరులు
...పిటీషనర్స్
మరియు
మన్నం వెంకటేశ్వర్లు (డైడ్) మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్
To
ఆర్ 2) అంగలకుర్తి రామ సత్యవతి
భర్త వెంకటేశ్వర్లు, వయస్సు 35సంవత్సరాలు,
ఏలూరు వారి పాలెం చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటిషన్ లో కోర్టు వారు నీకు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు కావున కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం తేదీ 02.11.2023కు వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా నీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టు వారు కేసును నీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
పెళ్లూరి రామకృష్ణ
అద్వకేట్స్ ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO: 612/2020
IN
O.S.NO 227/2020
పాలుగుళ్ల వెంకటేశ్వర రెడ్డి ...పిటిషనరు / వాది
ఎదిరి
పాలుగుళ్ల బ్రహ్మానంద రెడ్డి వగైరాలు
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
టు (R3),
3వ రెస్పాండెంట్ / 3వ ప్రతివాది చిరునామా
పెమ్మినేని వెంకటేశ్వర్లు తండ్రి పొట్టెయ్య,
లింగాపురం గ్రామము, కంభం మండలము,
ప్రకాశం జిల్లా.
ప్రస్తుత చిరునామా
డోర్ నెం: 21615/16/01, సూరందొల్ల పల్లె
గ్రామము, రంగారెడ్డి జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో పిటిషన్ తాలూకు పరిహారం కోరుతూ పిటిషనరు నీపై పిటిషన్ దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషన్‌లో నీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ 15-11-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై నీకు ఆక్షేపణలు వున్నట్లయితే తెలుపుకునేది. లేనిచో పిటిషన్ నీపరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 23-10-2023 **ఇట్లు**
శివపురం విజయ భాస్కర రావు,
అద్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9866391691**

మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు లో ఒంగోలు
IA NO. 695/2023
AS NO. 100/2013
Between
మన్నం వెంకటేశ్వర్లు (డైడ్)మరియు ఇతరులు
...పిటీషనర్స్
మరియు
మన్నం వెంకటేశ్వర్లు (డైడ్) మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్
To
ఆర్ 2) అంగలకుర్తి రామ సత్యవతి భర్త వెంకటేశ్వర్లు
వయసు 35 సంవత్సరాలు, చీమకుర్తి మండలం,
ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటిషన్ లో కోర్టు వారు నీకు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు కావున కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం తేదీ 02.11.2023కు వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా నీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టు వారు కేసును నీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
పెళ్లూరి రామకృష్ణ
అద్వకేట్స్ ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 310/2023
బోదనపు పెద్ద పిచ్చి రెడ్డి ...వాది
ఎదిరి
సోమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ...ప్రతివాది
టు,
ప్రతివాది చిరునామా
సోమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తండ్రి వెంకటరెడ్డి,
డోర్ నెం: 17-128/W2, కాశినాయణ కుంట,
గిద్దలూరు పోస్టు మరియు మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది నీపై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ 15-11-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై నీకు ఆక్షేపణలు వున్నట్లయితే తెలుపుకునేది. లేనిచో దావా నీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 23-10-2023 **ఇట్లు**
శివపురం విజయ భాస్కర రావు,
అద్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9866391691**

మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు లో ఒంగోలు
IA NO 697/2023
AS NO100/2013
Between
మన్నం వెంకటేశ్వర్లు (డైడ్)మరియు ఇతరులు
...పిటీషనర్స్
మరియు
మన్నం వెంకటేశ్వర్లు (డైడ్) మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్
To
ఆర్ 2) అంగలకుర్తి రామ సత్యవతి భర్త వెంకటేశ్వర్లు
వయసు 35 సంవత్సరాలు ఏలూరి వారి పాలెం
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటిషన్ లో కోర్టు వారు నీకు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు కావున కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం తేదీ 02.11.2023కు వాయిదా వేసి ఉన్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా నీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టు వారు కేసును నీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
పెళ్లూరి రామకృష్ణ
అద్వకేట్స్ ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 227/2020
పాలుగుళ్ల వెంకటేశ్వర రెడ్డి ...వాది
ఎదిరి
పాలుగుళ్ల బ్రహ్మానంద రెడ్డి వగైరాలు ...ప్రతివాదులు
టు (D3),
3వ ప్రతివాది చిరునామా
పెమ్మినేని వెంకటేశ్వర్లు తండ్రి పొట్టెయ్య,
లింగాపురం గ్రామము, కంభం మండలము,
ప్రకాశం జిల్లా.
ప్రస్తుత చిరునామా
డోర్ నెం: 21615/16/01, సూరందొల్ల పల్లె
గ్రామము, రంగారెడ్డి జిల్లా.

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది నీపై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ 15.11.2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై నీకు ఆక్షేపణలు వున్నట్లయితే తెలుపుకునేది. లేనిచో దావా నీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 23-10-2023 **ఇట్లు**
శివపురం విజయ భాస్కర రావు,
అద్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9866391691**

ఉప్పుగుండూరులో సమస్యల తిష్ట

- కలుషితమైన తాగునీటి చెరువు
- పనిచేయని ఫిల్టర్‌బెడ్లు
- డ్రైనేజీలు లేక ప్రజల అవస్థలు
- దుర్గంధం వెదజల్లుతున్న కాలువలు
- పట్టించుకోని అధికారులు

పనిచేయని ఫిల్టర్ బెడ్లు ఇవే

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఉప్పుగుండూరు మేజరు పంచాయతీ సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతోంది. ఈ పంచాయతీలో సుమారు 15వేల జనాభా, 7,800 మంది ఓటర్లు ఉన్నారు. అయితే వాణిజ్య కేంద్రమైన ఉప్పుగుండూరులో ఎక్కడ చూసినా సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి. పంచాయతీలో నిధులు ఉన్నప్పటికీ ప్రజలకు సమస్యల బాధ తప్పడం లేదు. గత పాలకులు గ్రామాభివృద్ధికి ఎనలేని కషి చేశారు. దీంతో ఈ పంచాయతీ రాష్ట్రంలోనే మంచిగుర్తింపు పొందింది. నాలుగు సార్లు ఉత్తమ పంచాయతీగా అవార్డులు దక్కాయి. అనంతరం ప్రత్యేక అధికారుల పాలనలో సుమారు కోటికి పై నిధులు దుర్వియోగం అయ్యాయి. అప్పటి నుంచి పంచాయతీలో సమస్యలు తాండవం చేస్తున్నారు. 15వేల జనాభాకు తాగు నీరు అందించే ఊర చెరువు కలుషితమై దుర్వాసన వెదజల్లుతోంది. బిల్డరు బెడ్లు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. ఆ నీటినే కుళాయిల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. ఫలితంగా ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. ఇదే పంచాయతీలోని పరబీడు కాలనీకి నాలుగువైపుల రోడ్లు ఉన్నాయి. ఇటీవల 216 జాతీయ రహదారి ఏర్పాటు చేశారు. వర్షం పడినప్పుడు గ్రామంలోని నీరు బయటకు వెళ్లేందుకు తూములు ఏర్పాటు చేయలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా మురునీరు వెళ్లే మార్గం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. మురుగునీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దోమ కాటు వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. గ్రామంలో రెండు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వాటి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. తక్కువ ఎత్తులో ఈ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. దీంతో అక్కడ ప్రమాదం పొంచి ఉంది. చీరాల రోడ్డును ఆనుకొని ఎస్‌టి కాలనీ ఉంది. ఆకాలనీలో డ్రైనేజీ సౌకర్యం లేదు. దీంతో వర్షం పడిన ప్రతిసారి కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా ఆ కాలనీని ఆనుకొని మురుగు కాలువ ఉంది. అది చెత్తాచెదారంతో పేరుకు పోయింది. మురుగునీరు ముందుకు కదలడం లేదు. ఫలితంగా దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉప్పుగుండూరు నుంచి మట్టిగుంట వెళ్లే రహదారిలో పురుషోత్తం కాలనీకి ఆనుకొని మురుగు కాలువ ఉంది. అది చెత్తచెదారంతో నిండిపోయి పందులకు ఆవాస కేంద్రంగా మారింది. అంబేద్కర్ నగర్ కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేశారు. అయితే సైడు కాలువలు నిర్మించలేదు. దీంతో మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. డంపింగ్ యార్డు లేక పోవడంతో గ్రామంలోని చెత్త చెదారం 216 జాతీయ రహదారిపై ప్రక్కన పోసి నిప్పుపెడుతున్నారు. దీంతో దట్టమైన పొగ రావడంతో ఆ రహదారిపై రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహన చోదకులు ప్రమాదాల బారీన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్తా చెదారంతో నిండిన కాలువ

దుర్గంధం వెదజల్లుతున్న మురుగు

ప్రమాదానికి గురైన కారు

కల్వర్టు గోడను ఢీకొన్న కారు.. మహిళ మృతి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

కారు అదుపు తప్పి కల్వర్టు గోడను ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన ఇంకొల్లు మార్కెట్ యార్డు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్ తెలిపిన వివరాల ప్రకారం.... నాగులుప్పులపాడు మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన తేళ్ళ చెంచులక్ష్మి (55) తన కుమార్తె పిల్లలను హాస్పిటల్‌లో చూపించి తిరిగి కారులో ఇంటికి వస్తుంది. కారు ఇంకొల్లు లోని మార్కెట్ యార్డు దాటేసరికి ఎదురుగా ట్రావెల్ బస్సు, ప్రక్క రోడ్డులో నుంచి ఆటో వస్తుంది. వాటి లైటింగ్ కారణంగా కారు నడుపుతున్న వెంకట సుబ్బారావుకు రోడ్డు సరిగా కనపడలేదు. దీంతో కారు అదుపు తప్పి కల్వర్టు గోడను ఢీకొంది. దీంతో చెంచులక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని ఒంగోలు రిమ్స్‌కు తరలించడగా వైద్యులు పరీక్షించి అప్పటికే చెంచులక్ష్మి మతిచెందినట్లు నిర్ధారించారన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాయబ్ రసూల్ తెలిపారు.

చెంచులక్ష్మి(ఫైల్)

వైఎస్‌ఆర్ విగ్రహం ధ్వంసంపై మంత్రి సురేష్ ఆగ్రహం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండల పరిధిలోని ముటుకుల గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ ఘటనపై సిఐ మారుతి కష్ణ, ఎస్ఐ శ్రీహరితో ఆదివారం మాట్లాడారు. విగ్రహ ధ్వంసానికి కారకులైన వారిని వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటివి పిరికిపందలు చేసే చర్యలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధ్వంసం చేసిన విగ్రహం స్థానంలో వెంటనే కొత్తది ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వైఎస్‌ఆర్ విగ్రహం ధ్వంసం దుర్మార్గం

యర్రగొండపాలెం : పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమని వైసిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఆరోగ్య శ్రీ లాంటి అద్భుతమైన పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించిన మహోన్నత వ్యక్తి వైఎస్‌ఆర్ అని తెలిపారు. వైఎస్‌ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని పిరికిపందల చర్యగా వారు అభివర్ణించారు. ఈ సమా వేశంలో పుల్లలచెరువు, యర్రగొండపాలెం మండలాల వైసిపి కన్వీనర్లు బివి.సుబ్బారెడ్డి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, సుద్దకురవ తాండా సర్పంచి వెంకటేశ్వర్లు నాయక్, వైసిపి అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి, నాయకులు రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దుండగులు ధ్వంసం చేసిన వైఎస్‌ఆర్ విగ్రహం

గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

గురువులకు సన్మానం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని మాచవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2002-2003 పదవ తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు పరిచయం చేసుకొని సంతోషంగా గడిపారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఒకరితో మరొకరు పంచుకున్నారు. చిన్నపిల్లల వలే ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత అందరూ ఇలా ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జీవితంలో అందరూ ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం అప్పటి గురువులు విజయరాజ్, చలపతిరావు, కృష్ణారావు, హుమాయున్ భాష, కష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు వారి కుటుంబ సభ్యులు, పూర్వ గురువులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- మహిళా ఉద్యోగిపై దౌర్జన్యం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన విఆర్‌ఒ

ప్రజాశక్తి-టంగుటూరు

మట్టి దొంగలు చెలరేగిపోతున్నారు. అధికారులు కేసులు పెట్టినా.. అక్రమ గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్లను స్వాధీనం చేసుకున్నప్పటికీ మార్పు రావడం లేదు. అధికారులపై గ్రావెల్ మాఫియా దౌర్జన్యాలకు తెగబడుతోంది. శనివారం రాత్రి మండల పరిధిలోని కొణిజేడు గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారన్న సమాచారంతో గ్రామానికి వెళ్లిన మండల స్థాయి అక్రమ గ్రావెల్ పర్యవేక్షణ అధికారి, పోలీసులపై అక్రమార్కులు దాడి చేసినంత పని చేశారు. విఆర్‌ఒ జోషి కూడా అదే స్థాయిలో ప్రత్యర్థులను అడ్డుకున్నారు. గ్రావెల్ అక్రమ రవాణా అనుమానితులు బుర్రా రవి, అంకరాజు టిప్పర్ల డ్రైవర్లతో బండి స్టార్ట్ చేసి తొక్కించండ్రా.. ఎవడొస్తాడో చూద్దాం అంటూ దౌర్జన్యం చేశారు. దీంతో మహిళా ఉద్యోగి కుముద్ బెన్ జోషి టిప్పర్లకు అడ్డుగా కూర్చోవడంతో అక్రమార్కులు వెనకడుగు వేశారు. తహశీల్దారు సంజీవరావు ఆదేశాలతో కొణిజేడు గ్రామానికి వచ్చిన రెవెన్యూ అధికారి, పోలీసులను గ్రావెల్ మాఫియా అనుమానితులు బుర్రా రవి, అంకరాజు అడ్డుకుని దౌర్జన్యం చేశారు. తమ ఊరిలో మీకేంటి పని.. మా బండ్లు ఎందుకు ఆపుతున్నారు అంటూ వారితో వాగ్వాదానికి దిగారు. తమ విఆర్‌ఒ శివకుమార్ మంచివాడంటూ అక్రమార్కులు చెప్పడం అధికారుల తీరు పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై మహిళా ఉద్యోగి కుముద్ బెన్ జోషి, రెవెన్యూ సిబ్బంది సహకారంతో ఆదివారం పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు.

మహిళా ఉద్యోగి పైదౌర్జన్యం చేస్తున్న బుర్రా రవి, తదితరులు

వడ్రంగి వర్కర్లకు సంక్షేమ నిధి వర్తింపజేయాలి

ప్రజాశక్తి - నగరం

వడ్రంగి వర్కర్లను భవన నిర్మాణ కార్మికులతో సమానంగా కేరళ, తమిళనాడు తరహాలో మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. భవన నిర్మాణంలో బాగంగా నైపుణ్యంతో వడ్రంగి పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించడంలేదని అన్నారు. ఉపాధి లేనప్పుడు, ఇబ్బందులు వచ్చినప్పుడు ఆదుకోటానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు. పని సందర్భంగా కాళ్లు, చేతులు వడ్రంగి పరికరాల కింద పడి దెబ్బలు తగులుతున్నప్పటికి వైద్య ఖర్చులకు బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి సహాయం అందించటం లేదని తెలిపారు. వడ్రంగి కార్మికులను భవన నిర్మాణ రంగంలో భాగంగా చూడాలని కోరారు. భవన నిర్మాణ సంక్షేమ నిధితో నిర్మాణ కార్మికులకు వర్తింపజేస్తున్న సంక్షేమ పథకాలన్నింటికీ వడ్రంగి కార్మికులకు అమలు చేయాలని కోరారు. ప్రమాదాల్లో గాయపడిన వడ్రంగి కార్మికులకు

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు సిహెచ్ మణిలాల్

భవన నిర్మాణ కార్మికుల తరహాలో జరిగిన నష్టాన్ని ఆధారం చేసుకుని ఆర్థిక సహాయం చేయాలని కోరారు. వైద్య ఖర్చులకు ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కేరళ, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డులో ఉన్న కార్మికులకు వైద్య సదుపాయాలతో పాటు పండగల సందర్భంగా ఏడాదికి ఒకసారి బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డులో బోనస్‌గా ఇస్తున్నారని తెలిపారు. ఆ రకంగా మన రాష్ట్రంలో కూడా వడ్రంగి వర్కర్స్‌కు ఇవ్వాలని కోరారు. ప్రమాద భీమా వర్తింప జేయాలని కోరారు. అసంఘటిత రంగ కార్మిక చట్టాలను వర్తింప జేయాలని కోరారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. వడ్రంగి వర్కర్స్ యూనియన్ మండల సమావేశం ఎస్ సాంబశివరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వడ్రంగి రాష్ట్ర అసోసియేషన్ అనుబంధంగా ఉండటంతోపాటు స్థానికంగా తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి యూనియన్ రిజిస్ట్రేషన్ చేయించుకుందామని అన్నారు. అందరూ సహకరించాలని, ఐక్యంగా ఉండటం ద్వారా సమస్యలు పరిష్కరించుకోగలమని అన్నారు. మండలంలో వివిధ ప్రమాదాలలో ఆనారోగ్యం పాలైన రాచబత్తిని రామారావు, కారుమురు బస్వయ్యకు ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున యూనియన్ తరపున ఆర్థికసహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో వడ్రంగి వర్కర్స్ యూనియన్ మండల నాయకులు షేక్ వలి, షేక్ హుస్సేన్ అహ్మద్, జి వెంకటేశ్వర్లు, షేక్ నజీర్ భాష, షేక్ సాహెబ్, షేక్ మస్తాన్, శనగపాటి శరబంది పాల్గొన్నారు.

ఆటో యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా ఎం బుచ్చిరాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రహ్లాదుడు

ప్ర.కార్యదర్శి ప్రహ్లాదుడు

అధ్యక్షుడు బుచ్చిరాజు

ప్రజాశక్తి - బాపట్ల

ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. రెండు రోజులపాటు బాపట్లలో ఆటో యూనియన్ మహాసభలు నిర్వహించారు. రవాణా రంగానికి ప్రమాదకరంగా ఉన్న జిఒ నెంబర్ 21ని రద్దు చేయాలని తీర్మానించారు. పెనాల్టిల పేరుతో వేధింపులు ఆపాలని కోరారు. ఆటో స్టాండ్లకు స్థలం కేటాయించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆటో కార్మికులకు వర్తింప జేయాలని కోరారు. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ ముజుందార్, జిల్లా అధ్యక్షులు బాపట్లకు చెందిన ఎం బుచ్చిరాజు, జిల్లా ఉపాధ్యక్షులుగా కొత్తపాలెంకు చెందిన నాంచారయ్య, బాపట్లకు చెందిన టి వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రేపల్లెకు చెందిన ప్రహ్లాదుడు, సహాయ కార్యదర్శిగా కారంచేడుకు చెందిన వెంకటేశ్వర్లు, చెరుకుపల్లికి చెందిన రాము, అడవులదీవికి చెందిన ఆర్ సుబ్బారావు, నిజాంపట్నంకు చెందిన ఎలీషా, అద్దంకికి చెందిన చక్రవర్తి మహాసభలో ఎన్నికయ్యారు.

సైన్స్ పట్ల అవగాహన పెంచాలి

నవంబర్ 18 నుండి చెకుముకి సైన్సు సంబరాలు ప్రారంభం

జెవివి గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - బాపట్ల

పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో సైన్స్ పట్ల మరింత అవగాహన, ఆసక్తి కల్పించేందుకు జెవివి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంఎల్‌సి, జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ అన్నారు. స్థానిక ఎన్జీవో హోం ఆవరణలో ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో కలిసి ఆయన చెకుముకి సైన్సు సంబరాల గోడ ప్రతులను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8, 9, 10తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నవంబర్ 18న, మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో 2024 జనవరి 27, 28తేదీల్లో సైన్సు సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, జిల్లా అధ్యక్షులు వై భాస్కరరావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, జెవివి సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గృహాలు నిర్మించుకోని వారికి పథకం రద్దు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా పేదలు అందరికీ ఇల్లు అనే నినాదంతో మంజూరు చేసిన నివేశన స్థలాలలో గృహాలు నిర్మించని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసి గృహ నిర్మాణ పథకాన్ని రద్దు చేసింది. మండలంలో వివిధ గ్రామాల్లో 42 జగనన్న కాలనీ లేఔట్లు వేశారు. వాటిలో సుమారు 2,700పైగా లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేశారు. వీరిలో వెయ్యి మందికిపైగా గృహ నిర్మాణ పథకాన్ని రద్దు చేసినట్లు తెలిసింది. దాదాపు 40శాతం లబ్ధిదారులు కూడా గృహ నిర్మాణాలు చేపట్టలేకపోయారు. ప్రభుత్వం పేదలకు స్థలాలు మంజూరు చేయడమే కాక గృహాన్ని కూడా నిర్మించి ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోలేకపోవడంతో కడు నిరుపేదలుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లబ్ధిదారులు ప్రభుత్వం అందించే రు.1.80లక్షలతో గృహం పూర్తి కాదనే దృక్పథంతో గృహ నిర్మాణాలకు సాహసం చేయలేకపోయారు. దీంతో ప్రభుత్వం లబ్ధిదారులపై పలు రకాలుగా ఒత్తిడి చేసినప్పటికీ మాగాణి భూములు పల్లవు ప్రాంతంగా ఉన్న ఈ స్థలాలలో ప్రభుత్వం అందించే రూ.1.80లక్షలు బేస్మెంట్‌కి కూడా సరిపోయే పరిస్థితి లేదని చెబుతున్నారు. కనీస వసతులు లేకపోవడంతో అనేకమంది గృహ నిర్మాణాలకు ముందుకు రాలేదు. ఇల్లు కట్టకపోతే స్థలం పట్టని రద్దు చేస్తామని పదేపదే అధికారులు హెచ్చరించినప్పటికీ చేస్తే రద్దు చేయండి కానీ కనీస వసతులు లేకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించుకోలేమని తేల్చి చెప్పేశారు. దీంతో గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గృహాలు నిర్మించని వారికి ముందుగా నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీంతో వారందరికీ గృహ నిర్మాణ పథకం రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులకు జాబితాలను

జగనన్నలే ఔట్‌లో ఇళ్లు నిర్మాణం చేయకుండా ఉన్న ప్లాట్లు

విడుదల చేసింది. దీని ప్రకారం మండలంలోని అతిపెద్ద లేఔట్‌గా ఉన్న భట్టిప్రోలు జగనన్న కాలనీలో సుమారు 290మందికిపైగా గృహ నిర్మాణ పథకం రద్దయింది. ఈ విధంగా వేమురు నియోజకవర్గంలో దాదాపు 5వేలకు వరకు రద్దయినట్లు సమాచారం. లబ్ధిదారుడు సాహసించి గృహ నిర్మాణం చేపట్టాలంటే తన సొంత ఖర్చులతోనే నిర్మించుకోవాల్సి ఉంది. ప్రభుత్వం నుండి ఒక పైసా కూడా వచ్చే పరిస్థితి లేదు. గృహ నిర్మాణ పథకం రుద్దయిన సమాచారం తెలుసుకున్న అనేకమంది లబ్ధిదారులు తమకు ఇల్లు మంజూరు చేయాలంటూ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు కూడా అందిస్తున్నారు.

గృహ నిర్మాణాల రద్దుపై నేతల్లో కలవరం

మరో ఐదారు నెలల్లో ఎన్నికలు సమీపిస్తుండటంతో గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులను జాబితాలలో రద్దుపరిస్తే దాని ప్రభావం ఎన్నికలపై పడుతుందని అధికార పార్టీ నేతలు కలవర పడుతున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పెరుగుతున్న వ్యతిరేకతకు తోడుగా ప్రభుత్వం కీలక సమయంలో గృహనిర్మాణాల రద్దు చేస్తే ఎన్నికల ప్రచారంలో నేతలను నిలదీసే పరిస్థితులు కూడా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రద్దు చేసిన అంశాన్ని లబ్ధిదారులకు చేరకుండా గోప్యంగా ఉంచాలని అధికారులపై తెస్తున్నట్లు సమాచారం.

శంకరన్‌కు నివాళి అర్పిస్తున్న సమాజ్వాదీ పార్టీ నేతలు

కుల జనగణన శుభపరిణామం

ప్రజాశక్తి బాపట్ల

రాష్ట్రంలో కుల జనగణన నవంబర్ 15నుండి ప్రారంభం కానున్నట్లు ఎపి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రకటించడం శుభపరిణామమని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని చీల్ రోడ్డు సెంటర్లో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కుల జనగణన ప్రక్రియలో భాగంగా ప్రముఖ పట్టణాలలో కుల జనగణనకు సంబంధించి నిపుణుల సహాయంతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంఎల్‌ఎ కోన రఘుపతిని కలిసి కుల జనగణన ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఆర్ శంకరన్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని శంకరన్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గవిని కృష్ణమూర్తి, పీట వేణుగోపాల్, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, గొర్ల ఏడుకొండలు, పమిడి వెంకట శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, బోయిన శ్రీనివాసరావు, మోర్ల చిన్న వెంకటేశ్వరరావు, గండికోట వెంకటరావు, దర్శి భాస్కరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, కోమ్మనబోయిన ఫణింద్ర, భత్తుల బాబురావు, కొమ్మనబోయిన సతీష్ పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న బాధితులు

550 మందికి ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక వాడరేవు రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత షుగరు వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది ఈసీబిరంలో 550మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యశిభిరంలో పరీక్షలు చేయించుకున్న 550మందికి నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేశారు. శిభభిరానికి హాజరైన వారికి అల్పారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. షుగరు ఉన్న వాళ్ళు ఆహార అలవాట్లు, రోజువారి జీవన విధానం మార్చుకోవాలని వైద్యులు సూచించారు. వ్యాయామం, నడక అలవాటు చేసుకోలని చెప్పారు. తేలికపాటి ఆహారం తీసుకోవాలని చెప్పారు. మానసిక ఆందోళన తగ్గించుకోవడం ద్వారా షుగరును నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచించారు. క్యాంపులో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలారాజేశ్వరి, డాక్టర్ లలిత్‌ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్ యాదవ్ వైద్యపరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కృష్ణారావు, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, గోపాల్, కుమార్, కె బసవరావు, మల్లెల శ్రీనివాస్, వాడరేవు ఉన్నత పాఠశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వెంకటేష్‌ను పరామర్శిస్తున్న డాక్టర్ వరికూటి అమృతపాణి

వెంకటేష్‌కు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని బోయినవారిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వైసిపి ఇంచార్జి కరణం వెంకటేష్ బాబును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ నెట్ ఛైర్మన్, అద్దంకి వైసిపి ఇంచార్జి బాచిన కృష్ణ చైతన్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణీ, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు, కొండెపి వైసిపి ఇంచార్జి వరికూటి అశోక్ బాబు, పలువురు రాష్ట్ర, జిల్లా రాజకీయ ప్రముఖులు ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌కు చేరుకొని వెంకటేష్‌ను పరామర్శించారు. వెంకటేష్ ఆరోగ్యం త్వరగా మెరుగు పడాలని కెవి యూత్ హచ్ రమేష్ ప్రత్యేక పూజలు చేశారు.

పాదయాత్ర కరపత్రం ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నేతలు

ఐక్యత పాదయాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - చీరాల

గతంలో ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ఉద్యోగ విరమణ పొందిన జిఎస్ఆర్‌కెఆర్ విజయకుమార్ చేపట్టిన ఐక్యతా విజయపథం పాదయాత్ర ఇప్పటికి సుమారు 11వందల కిలోమీటర్ల పూర్తి చేసుకోని ఈనె 25న చీరాల పట్టణంలోకి చేరుతుందని నిర్వాహకులు తెలిపారు. మద్యహానం 2గంటలకు వేటపాలెం, దేశాయపేట, జాండ్రపేట, సాల్మన్ సెంటర్, గడియార స్థంభం సెంటర్, ఆర్టిసి బస్టాండ్, జాన్‌పేట, జయంతిపేట, మరియంపేట, ఐక్యనగర్, విజయనగర్ కాలనీల్లో పాదయాత్ర సాగనుందని తెలిపారు. పాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి సంబందించిన పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళితరత్న శాస్త్రి, కొండమూరి ప్రకాష్, రత్నరాజు, జిలానీ, బహుజన నాయకులు చప్పుడి రాము, వినోద్, దేవదానం, పి వసంతరావు పాల్గొన్నారు.

నేడు ఉపాస్ హార్ట్‌కేర్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు, సంతపేటలోని పాత రాజమ్మ హాస్పిటల్ కాంపౌండ్‌లో ఉపాస్ హార్ట్‌కేర్ సెంటర్‌ను సోమవారం ఉదయం ప్రారంభించనున్నట్లు ఉపాస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ ఉమాపతిచౌదరి, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. హార్ట్‌కేర్ సెంటర్‌లో గుండెకు సంబంధించిన అన్ని వ్యాధులకు చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఈ హార్ట్‌కేర్ సెంటర్‌ను ఏర్పాటుచేశామన్నారు. మిత్రులు, శ్రేయోభిలాషులు హార్ట్‌కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కోరారు.

నేడు స్పందన కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విజయదశమి పండుగ సందర్భంగా ఈ నెల 23వ తేదీన సోమవారం స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేశామని కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వేర్వేరు ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి అర్జీలు ఇచ్చేందుకు ఎవరూ బాపట్లకు రావొద్దని కోరారు.

పోలీస్ స్పందన రద్దు

ఒంగోలు కలెక్టరేట్: ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే పోలీస్ స్పందన కార్యక్రమం విజయదశమి పండుగ సందర్భంగా ఈనెల 23 సోమవారం తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పి మలిక గర్గ్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆమె కోరారు.

మూడు నెలలుగా అందని వేతనాలు

పండగపూట కూడా ఎస్ఎస్ఏ ఉద్యోగుల ఆకలికేకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎస్ఎస్ఏ(సమగ్ర శిక్షాభియాన్)లో పనిచేస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలలుగా జీతాలు అందలేదు. దసరా పండుగకైనా జీతాలు వస్తాయని ఆశతో ఉన్న చిరుద్యోగులకు నిరాశే మిగిలింది. అప్పులు తెచ్చుకొని కుటుంబాలను నడుపుతున్న పరిస్థితి ఉంది.మిగిలిన ఉద్యోగులకు నెలలో కనీసం 15వ తేదీలోపైనా పడ్డాయి. తమకు కూడా దసరా పండుగ నాటికైనా ప్రభుత్వం దయ తలచి జీతాలు చెల్లిస్తుందని ఆశించిన ఉద్యోగులకు ఎదురుచూపులే మిగిలాయి. పండుగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో సమగ్ర శిక్షా అభియాన్ కింద దాదాపు 600మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఆయా మండల కేంద్రాలలోని మండల విద్యావనరుల కేంద్రాలలో సిఆర్‌పిలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఐఆర్‌టిలు, కెజిబి విద్యాలయాలు, జిల్లా సమగ్ర శిక్ష అభిమాన్ కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు

నేటికీ జీతాలు రాలేదు. కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు మ్యాచింగ్ గ్రాంటు శిక్షా అభియాన్‌కు కేటాయించాల్సి ఉంది. అయితే కేంద్రం ప్రభుత్వం నిధులను విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను వాడుకొని, జీతాలు చెల్లించలేదనే ప్రచారం సాగుతోంది. జులై జీతాలు చెల్లించినా.. ఇంత వరకు ఆగష్టు, సెప్టెంబర్ నెలల జీతాలు విడుదల చేయలేదు. ఫలితంగా నామమాత్రం జీతాలతో జీవితాలు నెట్టుకొస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు అప్పులు తెచ్చుకొని.. వడ్డీలు కట్టలేక అల్లాడుతున్నారు. ఒక వైపు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, మరో వైపు కుటుంబ ఖర్చులు, పిల్లల చదువుల ఫీజుల భారం వారిని వెంటాడుతున్నాయి. జులై నుంచి 23 శాతం వేతనాలు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. ఆగష్టు నుంచి పెంచిన వేతనం ఇవ్వాల్సి ఉండగా అదీ అమలుకు నోచుకోలేదు.ఇప్పటికైనా తమ జీతాలు వెంటనే విడుదల చేసి తమను ఆదుకోవాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు కోరుతున్నారు. చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల వేతనాలను ప్రభుత్వం తక్షణం విడుదల చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు.

ఏఎంసీ కుర్చీ ఎవరికి.?

- గతంలో 'ఏఎంసీ' చైర్మన్ అరుణ్‌కే అని ప్రకటించిన అన్నా
- కృష్ణారెడ్డికి కేటాయించాలంటున్న ఎంపీపీ గ్రూపు

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపిక నేటికీ పూర్తి కాలేదు. మార్కెట్ కమిటీ పాలన గత సంవత్సరం మార్చి 2022కి ముగిసినప్పటికీ నూతన కమిటీ ఎన్నిక నేటికీ పూర్తి కాలేదు. గిద్దలూరు 'ఏఎంసీ ఓసీ జనరల్‌కు రిజర్వు చేయడంతో ఆశావహుల ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మార్కెట్ పరిధిలోకి వచ్చే గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల నేతలు ఎవరికి వారుగా ప్రయత్నాలు ముమ్మరం చేసినప్పటికీ నేటికీ ఎవ్వరికి ఏఎంసీ చైర్మన్ పదవి మాత్రం కేటాయించలేదు. ఎక్కువగా గిద్దలూరు మండలానికి చెందిన పార్టీ నాయకులే చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. బీసీ యువ నాయకుడు కటారు రాజా అరుణ్‌కుమార్‌కి ఏఎంసీ ఇస్తామని ఎమ్మెల్యే రాంబాబు గతంలో హామీ ఇచ్చి.. ఉన్నారు. అయితే రాచర్ల మండలం నుంచి కాపు యువ నాయకుడు ఏలేం మురళీకిష్ణ (సిఆర్ఐ మురళి), కొమరోలు నుంచి ఆర్యవైశ్య నేత బాదం గోపాల్ కూడా ఏఎంసీ పదవిని ఆశిస్తున్నారు. ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకొనే పనిలో ఉన్నారు. కాపులకు తగినంత ప్రాధాన్యత పదవులు దక్కలేదనే వాదన కూడా నియోజకవర్గంలో ఒక వైపు వినిపిస్తుండగా, నియోజకవర్గంలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన యాదవులు తమకే ఏఎంసీ కేటాయించాలని మరో వైపు డిమాండ్ చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసీపీ కన్వీనర్ల పదవుల్లో కూడా యాదవ సామాజికవర్గ నేతలకు పార్టీ అన్యాయం చేసిందనే వాదనలు కూడా ఒక వైపు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే అన్నా రాంబాబు రిజర్వేషన్ ఏది వచ్చిన న్యాయం చేస్తానని బీసీ సంఘాల నాయకులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు అరుణ్‌కుమార్‌కు చైర్మన్ పదవిని ఇచ్చి, రాచర్ల లేదా కొమరోలు మండలానికి చెందిన ఓసీ నాయకుడికి వైస్ చైర్మన్ పదవి బాధ్యతలను అప్పగించే ఆలోచన ఏమైనా ఉందా అనే చర్చలు నడుస్తున్నాయి. అలా కుదరని పక్షంలో బీసీలను ఎలా బుజ్జగించాలి? వారికి ఏమని సమాధానం చెప్పాలి? ప్రస్తుత రాజకీయ పరిణామాలు ఏమిటి? అనే అంశాలపై పార్టీ శ్రేణుల్లో మేథోమధనం జరుగుతోంది. నామినేటెడ్ పదవి అయిన మార్కెట్ కమిటీ చైర్మన్ బీసీలకు దక్కాలని బీసీ నాయకులు పలుమార్లు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కలిసి విన్నవించారు. అలాగే ఎంపీపీ కడప లక్ష్మి వర్గీయులు బొర్రా కృష్ణారెడ్డికి ఏఎంసీ చైర్మన్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. జనరల్ స్థానంలో తొలిసారిగా ఎమ్మెల్యే అన్నా ఆశీస్సులతో పదవి దక్కించుకోవాలని బీసీ సామజికవర్గ నాయకులు కూడా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం అరుణ్ చాలా కష్టపడి పనిచేసినట్లుగా బీసీ నాయకులు చెప్పుకుంటుండగా, మండలంలో పార్టీకి సేవలు చేసి పార్టీ గెలుపునకు కషి చేశామని ఎంపీపీ వర్గీయులు చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే మాత్రం ఏఎంసీ పదవిని ఎవరికి కేటాయిస్తారో.. లేక కమిటీ నియామకం జరుపకుండా కాలయాపన చేస్తారో వేచిచూడాలి.

హామీగానే వరికపూడిసెల ప్రాజెక్టు

- నిర్మాణంతో పుల్లలచెరువు మండల రైతాంగానికి చేకూరనున్న ప్రయోజనం
- సాగులోకి రానున్న 3800 ఎకరాల చెరువు ఆయకట్టు భూములు
- ప్రాజెక్టు నిర్మాణం కోసం రైతాంగం ఎదురుచూపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముఖం చాటేసిన వర్షాలు, ఎడాపెడా తవ్విన వ్యవసాయ బోర్లతో అడుగంటిన భూగర్భజలాలు.. ఇవీ.. ప్రకాశం, గుంటూరు జిల్లాల రైతన్నలను పడరాని పాట్లకు గురి చేస్తున్న పరిస్థితులు. వీటిని అధిగమించేందుకు 1952 నుంచి సాగుతున్న రైతు సంఘాల నాయకుల ఆందోళనల నేపథ్యంలో ఏకంగా ఇద్దరు ముఖ్యమంత్రులు తమ తమ పదవీకాలంలో ఓ ఎత్తిపోతల పథకానికి శిలాఫలకాలు వేశారు. అయితే అటవీశాఖ అనుమతులు నిధుల కేటాయింపులో జాప్యం వెరసి దాని నిర్మాణాన్ని వెక్కిరించాయి. సాగునీటి కష్టాలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ మేరకు ఆ ప్రాజెక్టు ఆవశ్యకత 2018లో మరోమారు తెర మీదకు వచ్చింది. అదే వరికపూడిశెల(దొమ్మర్లగొంది) ప్రాజెక్టు. ఇది కార్యరూపం దాలిస్తే ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలోని ఐదు మండలాల్లో 55వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి రావడమే కాకుండా కర్షకుల కష్టాలు గట్టెక్కుతాయి. పుల్లలచెరువు మండలంలో 11 చెరువులు 3800 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుంది. ప్రాజెక్టు నిర్మాణం చేయాలంటూ 2018 డిసెంబర్ 9వ తేదీన రైతుల సంఘాల నాయకులు ఆధ్వర్యంలో పుల్లలచెరువులో సభను నిర్వహించి ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించారు. అప్పట్లో ప్రభుత్వం మారడంతో పాటు జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో తిరిగి నైతన్నలకు కొత్త ఆశలు చిగురించాయి. ప్రభుత్వం కూడా ప్రాజెక్టు నిర్మిస్తామని హామీ ఇచ్చింది. ఏకంగా ఈ ఏడాది జులైలోనే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తామని మంత్రి సురేష్ ప్రకటించారు. గడువు ముగిసి మూడు నెలలు కావస్తున్నా పట్టించుకోకపోవడంతో రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టును నిర్మించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

ఐదు మండలాలకు వరమే..

ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంతో పాటు

గుంటూరు జిల్లా వెల్దుర్తి, దుర్గి, కారంపుడి, బొల్లాపల్లి మండలానికి వరికపూడిశెల ద్వారా సాగు నీటిని అందించాలనేది ప్రతిపాదన. గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలం జెండాపెంట తండా సమీపంలోని కృష్ణానది నుంచి వజ్రాలపాడు చెరువుకు నీటిని తరలించి అక్కడ నుంచి ఆయా మండలాల పరిధిలోని 55 వేల ఎకరాలకు సాగునీటిని అందించాలనేది ప్రణాళిక. దాని ప్రకారం చెరువులు ముందుగా నింపి వాటి ద్వారా పొలాలకు నీటిని పారించాలి.అయితే ప్రస్తుతం వర్షాబావం నెలకొనడం, బోర్లు వట్టిపోవడంతో పంటలు నిలువునా ఎండిపోతుండగా రైతుల కళ్ళల్లో వరికపూడిశెల కోసం ఎదురుచూపులు కనిపిస్తున్నాయి.

అటవీ భూములే పెద్ద సమస్యే..

వరికపూడిశెలను ఆది నుంచే ప్రధానంగా వెంటాడుతున్న సమస్య అటవీ భూములే.. వన్యప్రాణి విభాగం పేరుతో అటవీ అధికారులు చేసే పెత్తనం పథకానికి గండికొట్టింది. 1996లో అప్పటి సీఎం చంద్రబాబు వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు వద్ద దీనికి శిలాఫలకం వేశారు. అయితే అటవీ అభ్యంతరాలు వచ్చి పథకాన్ని అటకెక్కించాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా 2008లో ఇదే మండలంలోని గంగలకుంట వద్ద శిలాఫలకం వేశారు. ముక్కలు ముక్కలుగా పనులు చేస్తే భారీ వ్యయమవుతుందని అధికారులు నివేదిక ఇవ్వడంతో పథకం ఊసే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో జలసిరికి హారతి ఇచ్చేందుకు, అనుపు - కొప్పునూరు ఎత్తిపోతల పథకాల ప్రారంభానికి 2017 సెప్టెంబరు 14న నాగార్జున సాగర్‌కు వచ్చిన సందర్భంగా సీఎం చంద్రబాబు అప్పట్లో వరికపూడిశెలను అమలు చేస్తామని ప్రకటించడం, రాష్ట్ర జలవనరుల శాఖ, నీటి పారుదల అభివృద్ధి సంస్థ(ఐడీసీ) సంయుక్త సర్వే చేస్తుండడంతో కర్షకుల్లో మళ్ళీ ఆశలు చిగురివచాయి. అయితే అటవీ ప్రాంతంలో పైపులైను వేయాల్సివుండగా అనుమతులు ఎంతవరకు వస్తాయనేది ప్రశ్నార్థకం. రాష్ట్ర విభజన సందర్భంగా అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూములిచ్చే వెసులుబాటును ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ ప్రకారం నడుచుకుంటే వరికపూడిశెలకు అడ్డంకులు తొలగిపోయినట్లే..

భారీగా పెరుగుతున్న వ్యయం..

జలవనరుల శాఖ, ఐడీసీ అధికారులు క్షేత్రస్థాయిలో సేకరించిన గణాంకాల ప్రకారం రూ.1250 కోట్లు కావాలని ప్రాథమిక అంచనా వేయగా 55 వేల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యాన్ని 25-30 వేల ఎకరాలకు కుదించే అవకాశం కనిపిస్తోంది. కాగా వెనుకబడిన ఈ ప్రాంతంలో వరికపూడిశెల సాధన కోసం ఉద్యమాలు చేస్తామని పథక సాధన కమిటీ, రైతు సంఘం నాయకులు ప్రకటించారు. అందుకోసం వారు కృష్ణా నది వద్ద ఆందోళనలు నిర్వహించారు. బొల్లాపల్లి మండలంలో అయిదు మండలాల రైతులతో ప్రత్యేక సదస్సు జరిపారు. పుల్లలచెరువులోనూ సదస్సును నిర్వహించారు.

బోర్లకు రూ.కోట్ల వ్యయం..

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పరిధిలో 18 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. ఐతే దీని సమీప ప్రాంతాల్లో ఆశించిన వర్షపాతం ఉండదని అప్పట్లో నిపుణులు తేల్చి చెప్పారు. దీనిని అధిగమించేందుకు ప్రాజెక్టు ఎగువ ఎత్తిపోతల పథకాల ఏర్పాటే శరణ్యమని ఖోస్లా కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. దీని ఆధారంగా వరికపూడిశెల అనివార్యమని గుర్తించినా నిర్లక్ష్యం చేశారనేది రైతుల ఆరోపణ. ఫలితంగా 800-1000 అడుగుల లోతుకు బోర్లు వేసినా భూగర్భజలాలు బయటకు రాని పరిస్థితి నెలకొంది. ఒక్క పుల్లలచెరువు మండలంలోనే గత అయిదేళ్లలో ఇందుకు రూ.100 కోట్ల వరకు వెచ్చింది ఉంటారని అంచనా.

కరువుకు సరైన పరిష్కారం

రావూరి సుబ్బారావు, మాజీ సర్పంచ్, మర్రివేముల, పుల్లలచెరువు మండలం



పుల్లలచెరువు మండలంలో సాగునీటి సమస్య ఎలా ఉన్నా గుక్కెడు తాగునీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వందల అడుగులు వేసిన బోర్లకు కూడా నీరు రావడం లేదు. వర్షాల్లేక ఇబ్బంది పడుతున్న దుర్భర పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో వరికపూడిశెల ప్రాజెక్టును నిర్మిస్తే మండలంలో తాగునీటితో పాటు చెరువు ఆయకట్టు భూములకు సాగునీరు అందుతుంది. కరువుకు సరైన పరిష్కారం దొరుకుతుంది.

వైట్‌బర్లీ సాగు వైపు రైతుల ఆసక్తి

ప్రజాశక్తి - ఇంకొల్లు

గత ఏడాదితో పాటు ఈ ఏడాది ఇప్పటివరకు మార్కెట్ ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు వైట్ బర్లీ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నాణ్యత గల పొగాకు క్వింటాలు రూ.16వేల నుంచి రూ.18వేల ధర పలుకుతుంది. దీంతో రైతులు పత్తి, మిరప, శనగ సాగు కన్నా బర్లీ సాగే ఉత్తమమని భావిస్తున్నారు. ఈ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. గత ఏడాది ఆకు ఒలుపు మొదట్లో క్వింటాలు రూ.7వేల నుంచి చివరి ఒలుపు వచ్చేసరికి క్వింటాలు రూ.9వేల నుంచి రూ.10వేలు పలికింది. పంట నిలువ ఉంచిన రైతులకు మే ఆఖరుల్లో నాణ్యతను బట్టి క్వింటా రూ.14వేలు పలికింది. ఈ ధరతో రైతులు లబ్ధి పొందారు.

వర్షాభావంతో సాగు జాప్యం

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో సాగు జాప్యం అయ్యే అవకాశం ఉన్నందువల్ల రైతులు ముందస్తు నాట్లకు కొంతమంది ఉపక్రమించారు. సాధారణంగా నవంబర్, డిసెంబర్ మొదటి వారంలో వర్షాలు తగ్గుముఖం పట్టే సమయానికి పొగనాట్లు ప్రారంభిస్తారు. కానీ వర్షాభావ

రైతులు వైట్‌బర్లీ సాగుకు సిద్ధం చేసిన పొలం

పరిస్థితి కొనసాగితే జాప్యం అయ్యే కొంది నీటి సమస్య రైతులను వెంటాడనుంది. పొగా నారుకు నీరు తప్పనిసరి అవసరం. అయితే ప్రస్తుత పరిస్థితిలో సాగర్ నీరు రాకపోవడం, వర్షాభావం తోడవడం వల్ల నాట్లకు నీటి సమస్య ఏర్పడింది. ఇప్పటికే కుంటలు, వాగులో అందుబాటులో నీరు ఉన్న ప్రాంతాలలో అక్కడక్కడ ముందుస్తున్నట్లు ప్రారంభించారు.

నారుకు గిరాకీ

ఈ ఏడాది పొగాకు సాగు విస్తీర్ణం పెరుగుదల దృష్టిలో ఉంచుకొని పొగనారు సాగుదారులు విస్తృతంగా నారు సాగు చేపట్టారు. అయినప్పటికీ వర్షాభావంతో నారు మడులలోనే కొంత గిడస బారింది. దీంతో నారు ధర కొంచెం గిరాకీగానే ఉంది. నారు మూట రూ.2500 నుండి రూ.3వేలు పలుకుతుంది. ఎకర విస్తీర్ణానికి 7వేల నుంచి 8వేల మొక్క అవసరం అవుతుంది. మూటకు 6వేల మొక్క ఉంటుంది. ఈ లెక్కన ఎకరాకు రూ.4వేలు ఖర్చవుతుంది. బొబ్బేపల్లి, ద్రోణాదల, తాతపూడి, మురికిపూడి గ్రామాలతోపాటు ఇంకొల్లు మండలంలోని పావులూరు, హనుమోజివారిపాలెం, ఇంకొల్లు, గొల్లపాలెంలోను నారు సాగు చేపట్టారు. మరికొన్ని ప్రాంతాలలో రైతులే స్వయంగా నారు సాగు చేపట్టారు. పర్చూరు మండలంలోని వీరన్నపాలెం, పోతుకట్ల, దేవరపల్లి, తిమ్మరాజుపాలెం, అన్నంబొట్ల వారిపాలెం, అడుసుమల్లితోపాటు యద్దనపూడి మండలంలోని యద్దనపూడి, పోలూరు, కారంచేడు మండలంలోని కేశవరప్పాడు, జరుబులవారిపాలెం, దగ్గుపాడు, నాయుడువారిపాలెం తదితర గ్రామాలలో సాగు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది ఆ గ్రామాలలో విస్తీర్ణం పెరగనుంది.

మద్యం దుకాణంతో ప్రజల అవస్థలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులో ప్రధాన కూడళ్ళలో ఉన్న మద్యం దుకాణంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఊరు బయట ఉండాల్సిన మద్యం దుకాణం గ్రామం మధ్యలో ఉండటమే కాక దీనికి అతి సమీపంలో పాఠశాల, స్టేట్ బ్యాంకు, మసీదు, కూరగాయల మార్కెట్ ఉన్నాయి. అసలే రహదారి మొత్తం ఆక్రమణకు గురై ఇరుకు మార్గంగా మారింది. మద్యం దుకాణానికి వచ్చే వాహనాలు, బ్యాంకు కార్యకలాపాలకు వచ్చే వాహనాలు రహదారి ప్రక్కనే నిలపడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. నిరంతరం ట్రాఫిక్ సమస్యలు ఎదురౌతున్నాయి. ఇదే రహదారిలో రేపల్లె, భట్టిప్రోలు, చావలి మీదుగా తెనాలి వెళ్లే ఆర్టీసీ బస్సులు, మండల కేంద్రం కావడంతో వివిధ గ్రామాల నుండి రకాల పనులపై వచ్చే ప్రజలతో

ఊరిమధ్యలో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న మద్యం దుకాణం

రహదారి పూర్తిగా నిండిపోయి ఉంటుంది. ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఉండటం వలన సాయంత్రం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు మందుబాబులు రహదారిపై మద్యం సేవించి వీరంగం సృష్టిస్తూ ఉంటారు. ఆ సమయంలో వాహనాల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గుడి, బడి వంటి వాటికి మద్యం దుకాణం దూరంగా ఏర్పాటు చేయాల్సిన నిబంధనలు ఉన్నాయి. కానీ అందుకు భిన్నంగా భట్టిప్రోలు ఏర్పాటు చేసిన మద్యం షాపుతో నిరంతరం సమస్యలు ఎదురవుతున్నప్పటికీ అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ప్రజలు పడుతున్న ఇబ్బందులతో అనేకమార్లు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాసంఘాలు మద్యం దుకాణాన్ని గ్రామం బయటికి తరలించాలని ఉన్నతాధికారులకు విన్నవించారు. అయినా పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకొని గ్రామంలో ప్రధాన ఆ టంకంగా మారిన మద్యం దుకాణాన్ని బయటకు తరలించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని రామనగర్‌లో నివాసం ఉంటున్న నూకతోటి సుమతి అనే ఎస్సి మహిళ మిషన్ కుట్టుకుంటూ జీవనం సాగిస్తుంది. చీటీపాటలు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో ప్రియాంక, గీతికా ఐరపురు మహిళలు చిట్టీ పాటపాడుకొని గత 4నెలలుగా తిరిగి నగదు చెల్లించడంలేదు. కనిపించకుండా తిరుగుతున్నారు. సుమతి వారికి ఫోన్ చేసి అడుగగా తాము డబ్బులు కట్టమని, మాలముండా, లేబర్ దానా నువ్వు మమ్మల్ని డబ్బులు అడుగుతావా అంటూ వారిరువురూ సుమతిపై దాడిచేసి చేతికి రక్త గాయాలు అయ్యేలా తీవ్రంగా కొట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఎపి ఎస్సి, ఎస్టీ, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక సభ్యులు అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో వున్న సుమతిను పరామర్శించి ఆమెకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు

బాధిత మహిళను పరామర్శిస్తున్న ఐక్యవేదిక నాయకులు

నమోదు చేయాలన్నారు. అరెస్టు చేసి కఠినంగా శిక్ష పడేలా చేయాలని కోరారు. లేకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, అంకం నాగరాజు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, చెన్నుపల్లి నాగేశ్వరరావు, బండారు చంటిబాబు, గుడిపల్లి బాలచంద్ర, మంచు హనుమంతరావు, జ్యోతి రోశయ్య, గోపతోటి గిరి, విజయ్ పాల్గొన్నారు.

27న జాబ్‌మేళా

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్తంగా బంగ్లా రోడ్డులోని బలిజపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఈనెల 27న శుక్రవారం ఉదయం 09గంటలకు జాబ్‌మేళా జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఈ తమ్మాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇది ఒక గొప్ప అవకాశమని తెలిపారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజక వర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సుమారు 20కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించి 1500 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ జాబ్ మేళా నందు హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్, గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, కియా ఇండియా, సితటిస్ సోలార్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, ఆక్సిస్ బ్యాంక్, అల్ సెట్ బిజినెస్, అపోలో ఫార్మసీ, అపెక్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వంటి కంపెనీల నందు సాఫ్ట్వేర్ డెవలపర్, ఐటి రిక్రూటమెంట్, ఫార్మాసిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, స్టోర్ అసోసియేట్, జెఆర్ ఆటోక్యాడ్ ఇంజనీర్, ఫార్మాసిస్ట్, జూనియర్ కెమిస్ట్, జూనియర్ ఆఫీసర్ అండ్ ట్రైనీస్, మెయింటెనెన్స్ ఇంజనీర్, ప్రొడక్షన్ ఆపరేటర్, మెషినింగ్, ఫౌండ్రీ, ప్రమోటర్, సిఎన్సి ఆపరేటర్ వంటి 20కంపెనీలు పాల్గొని వివిధ రకాల ఉద్యోగాలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులను నేరుగా ఎంపిక చేస్తారని తెలిపారు. అభ్యర్థులు https://tinyurl.com/addankijobmela వెబ్ పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరములకు గోపి 9542970871, శ్రీకాంత్ 9966919485, టోల్ ఫ్రీ నంబర్ 9988853335లలో సంప్రదించాలని కోరారు.

మాదిగ విశ్వరూప మహాసభ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాదులో తలపెట్టిన మాదిగల మరో విశ్వరూపం మహాసభను జయప్రదం చేయాలని బాపట్ల మండలం బేతపూడిలో గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. నూతన గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. ఎంఆర్‌పిఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ, వంగివరపు రమేష్ మాదిగ, దుడ్డు వందనం మాదిగ, తాళ్లూరు రాజేష్ మాదిగ, మల్లవరపు గాంధీ మాదిగ, తేళ్ల ఏసుపాదం మాదిగ, సురేష్, అబ్రహం, రామారావు ఆధ్వర్యంలో నూతన కమిటీ నియమించారు. అధ్యక్షుడు కె

నూతన కమిటీతో ఎంఆర్‌పిఎస్ నేత లక్ష్మీనరసయ్య

నాగయ్య మాదిగ, ఉపాధ్యక్షుడు ఎన్ వినోద్, ప్రధాన కార్యదర్శి సురేష్, కార్యవర్గ సభ్యులు కిరణ్, పవన్ కళ్యాణ్, సుబ్బయ్య, ధనుష్ బాబు, వర్ధనరావు, వర్ధన్ రాజు, నవీన్, తేజ, రవి కుమార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత షాలేంరాజు

దసరా సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

దసరా పండుగ సందర్భంగా మండలంలోని చింతమోటు, కొత్తకాలనీలో చందోలు సుశీల భవాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఆదివారం పల్లికోన గ్రామానికి చెందిన గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెం రాజ్ సుమారు 2500మందికి అన్నదానం చేశారు. షాలేంరాజుతో పాటు రేపల్లె మాజీ ఎంఎల్ఏ దేవినేని మల్లికార్జునరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతమోటు గ్రామంతో పాటు పెదలంక, పెసర్లంక, జువ్వలపాలెం, ఐలవరం, కొల్లూరు పరిసర గ్రామాల ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యస్వం సురేష్, జంపని రవి, సుబ్రహ్మణ్యం, దేవభక్తుని రవికుమార్, పమిడిముక్కల సాయి, లుక్కా గోపి, పోతురాజులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపిటీసీ నన్నేపాముల చంటి, కో ఆప్షన్ సభ్యులు సలీం, వైసిపి నాయకులు నాదెండ్ల నరేంద్ర, పి అరుణశాస్త్రి, దాసరి కిరణ్ ఉన్నారు.

టిడిపి కార్యకర్తను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు

మాజీ మంత్రి ఆనందబాబు పరామర్శ

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

వేమూరు మండలం కోడిపర్రు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కంచర్ల పాల్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆదివారం పరామర్శించారు. వైద్యులను సంప్రదించారు. పాల్ త్వరగా కోలుకునే విధంగా వైద్య చికిత్సలు అందించాలని కోరారు. మెరుగైన వైద్యం అందించేందుకు అండగా ఉంటామని అన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

చీరలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని నర్రావారిపాలెంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రిటైర్డ్ తహశీల్దారు తాతా సుబ్రహ్మణ్యం సౌజన్యంతో 100మంది పేద మహిళలకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. అనంతరం 12 గంటలకు పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వక్తలు సుబ్రహ్మణ్యం దాతృత్వాన్ని ప్రశంసించారు. ఆయనను సన్మానించారు. పేదలు వరప్రసాదం స్నేహ సహకారాలను అలవరచుకున్నప్పుడే ఇబ్బందికర పరిస్థితులను తట్టుకోగలుగుతారని తెలిపారు. ఈనెల 24న పోలియో డే రోజున 5సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ చిన్ని మురళీకృష్ణ, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్, పూర్వ అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ, దాత తాతా సుబ్రహ్మణ్యం, అళహరి హరి ప్రసాద్, ఉబ్బా దేవపాలన, జాగర్లమూడి శివకుమారి, శ్రీలక్ష్మి, తమ్మన శ్రీనివాసరావు, నర్రావారిపాలెం పెద్దలు నర్రా సుబ్బారావు, కాంతయ్య, బి రామాంజనేయులు, బొజ్జ విజయ్ పాల్గొన్నారు.

నిధులున్నా..ముందుకు రాని కాంట్రాక్టర్లు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేసి జగనన్న కాలనీ పేరుతో గృహ నిర్మాణాలు చేపట్టాలనే దృక్పథంతో తీసుకున్న లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరటం లేదు. జగనన్న కాలనీలో కనీస వసతులు లేక గృహ నిర్మాణాలు చేపట్టలేని దుస్థితి నెలకొంది. మౌలిక వస్తువులైన రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తే గృహ నిర్మాణాలు చేసుకోగలమని లబ్ధిదారులు చెబుతున్నారు. గృహనిర్మాణాలపై ప్రతినిలా ఉన్నత స్థాయి అధికారులు సమావేశం నిర్వహిస్తూనే ఉన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం ఆ గ్రామాల్లో రహదారుల మరమ్మత్తుల నిమిత్తం రూ.42లక్షల వరకు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో జగనన్న కాలనీలోని అస్తవ్యస్తమైన రహదారులను మరమ్మత్తులు చేపట్టి లబ్ధిదారులతో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సంకల్పించారు. అయితే నిధులు మంజూరైనప్పటికీ ఈ నిధులతో రహదారి పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఎవ్వరూ ముందుకు రావడం లేదని అధికారులు వాపోతున్నారు. మండలంలో సుమారు 42లేఔట్లు ఉండగా 30లేఔట్లకు నిధులు మంజూరయ్యాయి. ఆళ్ళమూడి గ్రామానికి రూ.30లక్షలు, భట్టిప్రోలు2కు రూ.1.50లక్షలు, భట్టిప్రోలు3కి రూ.5.0లక్షలు, పెద్దపులివరు1కు రూ.1లక్ష, పెదపులివరు2కు రూ.50వేలు, సూరేపల్లి1కి రూ.90వేలు,

కనీసం దారికూడా లేని భట్టిప్రోలు జగనన్న కాలీ లేఔట్

సూరేపల్లి2కు రూ.2లక్షలు, సూరేపల్లి3కి రూ.1లక్ష, సూరేపల్లి4కి రూ.1.50లక్షలు, కోనేటిపురం1కి రూ.40వేలు, కోనేటిపురం2కి రూ.30వేలు, పల్లెకోన1కి రూ.50వేలు, పల్లెకోన3కి రూ.1.50లక్షలు, పల్లెకోన4కి రూ.3లక్షలు, రాచూరు1కి రూ.2.50లక్షలు, 2కి రూ.2లక్షలు, 3కి రూ.3లక్షలు, 4కి రు.60వేలు, వెల్లటూరు1కి రు.2.50లక్షలు, 2కి రు.2.50లక్షలు, 3కి రు.1.50లక్షలు, 4కి రు.1.50లక్షలు, పెసర్లంక1కి రూ.1లక్ష, చింతమోటు1కి రూ.70వేలు, 2కి రూ.50వేలు, పెదలంక1కి రూ.1.50లక్షలు, ఓలేరు1కి రూ.1.50లక్షలు, గోరిగపూడి1కి రూ.60వేలు, 2కి రూ.50వేలు చొప్పున మంజూరు చేశారు. ఈ నిధులతో కాలనీలో అధ్వానంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేపడితే గృహ నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ తరలించుకునేందుకు లబ్ధిదారులకు కొంతమేర ఉపయోగకరంగా ఉంటుంది. కానీ గతంలో పనిచేసిన నిధులు ఇప్పటికీ మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు ఈ నిధులైన వస్తాయో లేదని అనుమానంతో పనులు చేసేందుకు ముందుకు రావడం లేదనేది వినిపిస్తోంది.

భట్టిప్రోలు-1 లేఔట్‌కు మంజూరు కాని నిధులు

ఇదిలా ఉండగా భట్టిప్రోలులో అతి పెద్ద లేఔట్‌గా ఉన్న ఒకటో నెంబర్‌కు గృహ నిర్మాణ శాఖ అధికారులు రూ.40లక్షల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారు. కానీ విధులు మంజూరు కాలేదు. అయితే ఒకటి, రెండు లేఔట్లకు నిధులు మంజూరైనప్పటికీ ఆ రహదారులు అభివృద్ధి చేయాలంటే ఒకటో నెంబర్ లేఔట్ ద్వారానే మెటీరియల్ తరలించాల్సి ఉంది. కానీ ఒకటో లేఔట్‌లో రహదారులు ఇప్పటికే మోకాలిలోతు బురదతో నిండి ఉన్నాయి. ఆ రెండూ లేఔట్లకు మెటీరియల్ తరలించేందుకు అవకాశం లేకపోవడంతో ఏ ఒక్కరు ముందుకు రావడం లేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ రెండు లేఔట్లకు మంజూరైన నిధులను ఒకటవ లేఔట్‌కు వినియోగిస్తే ఒకటవ లేఔట్‌కు మంజూరైన నిధులను అక్కడ వాడుకునేందుకు సాంకేతిక సమస్యలు తలెత్తుతాయని అధికారులు సాహసం చేయడం లేదు. భట్టిప్రోలు1లో 700కు పైగా పట్టాలు మంజూరు చేశారు. వీటిలో కనీసం 25శాతం కూడా గృహ నిర్మాణాలు చేపట్టలేదు. కారణం రహదారులు లేకపోవడమే. నిధులు మంజూరు చేసి రోడ్లు నిర్మించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

10 రోజులుగా పెట్రోల్ నిల్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక హెచ్‌పి పెట్రోల్ బంకులో గత 10రోజులుగా ఆయిల్ నిలవ లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ మాత్రం బంకులను ఇబ్బడి ముబ్బడిగా మంజూరు చేస్తుంది. కానీ ఆయిల్ సరఫరాలో మాత్రం నిర్లక్ష్యం చేస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారుల సౌకర్యార్థం ఎక్కడికక్కడ బంకులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ సకాలంలో ఆయిల్ సరఫరా కాకపోతే రోజువారీగా పెట్రోల్ కొట్టించుకునే వారికి ఆయిల్ అందుబాటులో లేకపోతే తీవ్ర అవస్థలు పడుతున్నారు. బంకులో ఆయిల్ ఉంటుందనే దృక్పథంతో వచ్చే వినియోగదారులుకు బంకులో ఆయిల్ లేదని చెప్పడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో వాహనదారులు కొట్టుమిట్టాడుతున్నారు. మార్కెట్ యార్డు వద్ద గల ఈ బంకు ఎన్నో ఏళ్లుగా వాహనదారులకు సుపరిచి

ఆయిల్ లేకపోవడంతో ఖాళీగా ఉన్న పెట్రోల్ బంకు

తమై ఉంది. దూరప్రాంతాల నుంచి వచ్చే వారు కూడా ఇక్కడ ఆయిల్ బంకు ఉందనే ఉద్దేశంతో ఆయిల్ కోసం వస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ లేకపోవడం తీవ్ర అసహనానికి గురి చేస్తుంది.

యజమానుల నిర్లక్ష్యమే కారణం

ఎప్పటికప్పుడు బంకు యజమానులు ఆయిల్ పూర్తిగా అయిపోకముందే ఆయిల్ కంపెనీకి డీడీలు పంపి ఆయిల్ తెప్పించుకుంటే ఇలాంటి ఇబ్బందులు రావని వినియోగదారులు అంటున్నారు, బంకు యజమానుల నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ బంకుపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ ఆయిల్ కొంటే పూర్తి పరిమాణంలో ఉండదనే ఆరోపణ ఉంది. ఆయిల్ కొట్టేవాళ్లు చేతివాటం చూపిస్తూ మిషన్‌లో వినియోగదారుడు అడిగిన లీటర్లు నమోదు చేసినప్పటికీ ఆ మేరకు ఆయిలు వాహనంలోకి చేరదని అంటున్నారు. ఇలాంటి సంఘటనపై అనునిత్యం వాహనదారులు, బంకు సిబ్బందికి మధ్య వాగ్వాదం జరుగుతూనే ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ప్రధానంగా ఉన్న ఈ బంకుకు ఆయిల్ సరఫరాలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరుతున్నారు. వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని, ఆయిల్ నింపే పరిమాణంపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదు

- ఎం బుక్ నమోదు చేయని అధికారులు
- నెలలు గడుస్తున్న అందని బిల్లులు
- పెట్టుబడికి వడ్డీలు పెరుగుతున్నాయని ఆవేదన
- మీడియాతో కాంట్రాక్టర్ భూషణరావు ఆవేదన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పంచాయతీలోని 8వ వార్డులో వర్షానికి మురుగునీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన ఉన్నతాధికారులు మురుగు నీటిని బయటికి పంపాలని ఆదేశించారు. అధికారుల ఆదేశాలతో చేసిన పనులకు ఇవ్వవలసిన బిల్లులను పంచాయతీ అధికారి ఇవ్వటం లేదని 8వ వార్డు సభ్యురాలు భర్త కుక్కల భూషణరావు వాపోయారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడారు. ఈ ఏడాది ఆగస్టు నెలలో కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతంగా ఉన్న వార్డులో నీరు నిలబడి గృహాలను చుట్టుముట్టింది. 35రోజులు పాటు ఆయిల్ ఇంజన్ ఏర్పాటు చేసి నీటిని తోడించానని, రెండు మూడు రోజులకు ఓసారి కురిసే వర్షాలకు నీరు తగ్గకపోవడంతో గడప గడపకు కార్యక్రమంలో మంత్రి నాగార్జున దృష్టికి

ఇటుక రద్దుతో 8వ వార్డులో నిర్మాణం చేసిన రోడ్డు

ప్రజలు తీసుకువెళ్లారు. పరిశీలించిన మంత్రి సమస్యను ఉన్నతాధికారులకు వివరించి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, రేపల్లె ఆర్డీఓ పరిశీలించారు. పంచాయితీ అధికారులను ఆదేశించారు. ఆ సమయంలో కార్యదర్శిగా ఉన్న కోట శ్రీనివాసరావు నీటిని తరలించేందుకు సాహసించకపోవడంతో తామే నాలుగు ఆయిల్ ఇంజన్‌లను ఏర్పాటు చేసి మరో 11రోజులపాటు నీటిని బయటికి తరలించామని తెలిపారు. ఆయిల్ ఇంజన్ అద్దె, ఆయిల్ ఖర్చు, ఇంజన్ మెకానిక్ వేతనంతో కలిపి రావాల్సిన బిల్లు నేటికీ ఇవ్వకపోడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల గుంటలు పూడ్చేందుకు 133ట్రక్కుల ఇటుక రాయి రద్దును తోలించినట్లు తెలిపారు. ఆ పనుల బిల్లులు కూడా ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారంటూ వాపోయారు. రూ.లక్షలు వెచ్చించి తోలించిన మరుమును పరిశీలించి బిల్లులు పెట్టాలని కోరారు. ఎప్పటికప్పుడు మంత్రి దృష్టి కూడా తీసుకు వెళ్తూనే ఉన్నానని తెలిపారు. మంత్రి చెప్పినా కూడా పంచాయతీ అధికారులు తనపై దురుద్దేశంతో బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపించారు. మురుగునీటి సమస్యకు మంత్రి నాగార్జున సహకారంతో ప్రభుత్వం రూ.80లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని తనకు రావాల్సిన బిల్లులను ఇప్పించాలని కోరారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ మురుగునీటికి ఆయిల్ ఇంజన్లు వినియోగించిన మాట వాస్తవమేనని తెలిపారు. ఆ పనులకు సంబంధించిన ఓచర్లు లేదా ఎం బుక్ రికార్డు చేయించుకుంటే బిల్లులు అందిస్తామని తెలిపారు. రహదారికి తోలిన ఇటుకరాయి మొరముకు సంబంధించి కూడా పంచాయతీరాజ్ ఏఈ నుండి ఎం బుక్ నమోదైతే బిల్లు చేస్తామన్నారు.

నేడు ఆమంచి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - పర్చూరు

గత టిడిపి పాలనలో నీరు – చెట్టు కార్యక్రమంలో జరిగిన అవినీతి గురించి ప్రజలకు వివరించేందుకు సోమవారం ఉదయం 8గంటలకు స్థానిక వైసిపి కార్యాలయం నుండి పర్చూరు వైసిపి ఇంఛార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. బైక్ ర్యాలీ పర్చూరు వైసిపి కార్యాలయం నుండి యద్దనపూడి, దేగర్లమూడి, మార్టూరు, రాజుగారిపాలెం మీదుగా బొబ్బేపల్లి చేరుకుంటుందని తెలిపారు. అనంతరం బొబ్బేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో టిడిపి పాలనలో నీరు చెట్టు పేరుతో జరిగిన అవినీతి గురించి ప్రజలకు వివరించనున్నారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసీలు, ఎంపిపీలు, మండల కన్వీనర్లు, జెసిఎస్ కన్వీనర్లు, ఎంపిటీసీ మెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, గృహ సారధులు, గ్రామ వాలంటీర్లు, వైసిపి సానుభూతిపరులు, వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గోతులతో అధ్వాన్నంగా ఉన్న మిన్నేకల్లు రోడ్డు

ఆ రోడ్డులో ప్రయాణం ప్రమాదం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని బండివారిపాలెం, మిన్నేకల్లు గ్రామాల మధ్య ఉన్న ఐదు కిలోమీటర్ల రహదారి అడుగ డుగున గుంతలతో అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఈ రహదారిలో ప్రయాణించే వాహనాలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులైతే ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి నరసరావుపేట నుండి లక్ష్మీపురం, మిన్నేకల్లును కలుపుతూ బండివారిపాలెం, కొప్పరం, బల్లికురవ మీదుగా అద్దంకి చేరుతుంది. నిత్యం బల్లికురవ వైపు ఆటోలతో, మోటార్ సైకిల్స్ పై నరసరావుపేట వైపు వెలుతుంటారు. రాత్రులందు ఈ రహదారిపై ఉన్న గుంతలలో వాహనాలు పడిపోయి ప్రయాణికులు గాయపడుతున్నారు. అంతేగాక నిత్యం గురిజేపల్లి గ్రానైట్స్ క్వారీల నుండి గ్రానైట్ లోడుతో ట్రాలీలు బల్లికురవ వైపు తిరుగుతుంటాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతల మయమైన రహదారిని తిరిగి నిర్మించాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రపంచ శాంతి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నేతలు

ఐక్యరాజ్యసమితి పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - చీరాల

ఇజ్రాయేల్, పాలస్తీనా సమస్యకు ఐక్యరాజ్య సమితి పరిష్కారం చూపాలని ఘంటసాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి కోరారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జరిగింది. ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరారు. హమాస్ ఇజ్రాయిల్ దళాల శాంతి చర్చలకు మార్గం చూపాలని కోరారు. అమాయక పౌరులను చంపటం ఇరువైపులా ఆపివేయాలని కోరారు. కార్యక్రమంలో గాదె హరిహరరావు, ఏ రామారావు, అమలాపురం వెంకటేశ్వరరావు, రవీందర్ నాథ్, దగ్గుబాటి హరిప్రసాదరావు, ఊర మస్తానరావు, పల్లపోలు నాగ మనోహర లోహియా, డి సుబ్బారావు, మణిబాబు, బక్క జయరామరెడ్డి, పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

- పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే ఎదుట రైతులు ఆవేదన

- 23న రైతుల ధర్నాకు మద్దతు తెలిపిన ఏలూరి

ప్రజాశక్తి- కారంచేడు

రైతాంగం పట్ల వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన కొమ్మమూరు కాలువ పరిధిలోని రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతుండటంతో ఆదివారం ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు. పొలాలను, సాగునీటి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా సాగునీటిపారుదల అధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ ప్రభుత్వం సరైన ప్రణాళిక, ముందు చూపులేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సాగునీటి విడుదలలో ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పట్టిసీమ ద్వారా రైతులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లగా సాగు నీటి కాలువలను పట్టించుకోకపోగా, కనీస మరమ్మతులు కూడా చేపట్టలేదన్నారు. అరకొరగా విడుదల చేస్తున్న నీరు చివరి భూములకు అందక రైతులు పంట కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఏలూరి

కనీసం డీజిల్ ఇంజన్లు పెట్టి తోడుకుందామన్నా నీరు అందని దుస్థితి నెలకొందన్నారు. చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో రైతులు పంటలు సాగు చేయలేక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి ప్రత్యామ్నాయ పంటల సాగుకు అన్నదాతలకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు వలసపోకుండా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం, సాగర్ జలాశయాల డెడ్ స్టోరేజీ నుంచి నీటిని కష్ణా డెల్టాకు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. చివరి ఆయకట్టులో ఒక్క ఎకరంలోనూ పంటలు ఎండిపోకుండా కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. లేకుంటే రైతులతో కలిసి ఉద్యమించి సాగునీటిని సాధించుకుంటామన్నారు. ఈనెల 23న రైతులు చేపట్టే ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పరిశోధనా రంగం అభివృద్ధి చెందకుంటే..

దేశ మనుగడే ప్రశ్నార్థకం

రాష్ట్ర సదస్సులో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-బాపట్ల

పరిశోధనా రంగం అభివృద్ధి చెందకపోతే భవిష్యత్తులో భారతదేశ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు అభిప్రాయపడ్డారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని దెబ్బతీసే ఆలోచన విధానంతో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ధోరణి ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఆదివారం బాపట్ల ఎన్జీవో హోంలో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధి సదస్సుకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు హాజరై.. మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెనుకబడి ఉంటే దేశ భవిష్యత్తు దెబ్బ తింటుందన్నారు. అనేక దేశాల అనుభవాలు, వివిధ సందర్భాల్లో ఈ విషయాన్ని రుజువు చేశాయని చెప్పారు. మాజీ శాసనమండలి సభ్యులు, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం. గేయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వాలకు ఒక శాతం కూడా శాస్త్ర సాంకేతిక పట్ల అవగాహన లేదని, ఇలా అయితే శాస్త్ర, సాంకేతిక రంగం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. నేటి మతతత్వ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా మారాయన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ సైన్సును వినియోగించుకోగలిగితే ఎన్నో ప్రయోజనాలు మానవాళికి చూపగలమన్నారు. సాంకేతికత ప్రజలకు అందించే అంశంపై ప్రభుత్వాలు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. బాధ్యతగా ఉండాల్సిన ప్రభుత్వాలే నిర్లిప్తంగా వ్యవహరించడం పట్ల శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం మరింత వెనుకబడుతోందన్నారు. శాస్త్ర, సాంకేతిక ఫలాలను ప్రధానంగా పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన నాడే దేశం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పి.సి.సాయిబాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అనుసరించే విధానాలు సైన్సు అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారాయన్నారు. ప్రధానంగా పాలకులకే సైన్స్ అభివృద్ధి పట్ల శ్రద్ధ లేదని చెప్పారు. సదస్సుకు అధ్యక్షత వహించిన సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి వెనుకబడి ఉందన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, విశ్రాంత ప్రొఫెసర్ కె.విజయ్‌కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కృష్ణమోహన్ ప్రసంగించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో జిల్లాకు ప్రథమస్థానం

ప్రజాశక్తి-పంగులూరు

చిత్తూరు జిల్లా ఎండమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి 42వ ఖోఖో పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించినట్లు రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి ఆదివారం తెలియజేశారు. ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఈ పోటీలు ఎండమర్రిలో జరిగాయి. వరుసగా జరుగుతున్న రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలలో ప్రకాశం జిల్లా బాలుర ఖో ఖో జట్టు ప్రథమ స్థానం సాధించటం ఇది ఏడవసారని సీతారామరెడ్డి తెలిపారు. ఈ జట్టులో క్రీడాకారులు మొత్తం పంగులూరు లోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో ఉన్న ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ తీసుకున్న వారు కావటం విశేషం. రాష్ట్రస్థాయి ఖో ఖో బాలికల విభాగంలో ప్రకాశం జిల్లా బాలికల జట్టు ద్వితీయస్థానం సాధించిందని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన బాలుర జట్టుకు మేకల సీతారామిరెడ్డి, ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాచిన చెంచుగరటయ్య, పంగులూరు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

ప్రథమ స్థానం సాధించిన బాలుర జట్టు

మాట్లాడుతున్న కృష్ణమోహన్

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ

సంఘటితం కావాలి

ఏపి జెఏసీ అమరావతి జిల్లా చైర్మన్ కృష్ణమోహన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ సంఘటితమై జిల్లా స్థాయిలో బలోపేతం కావాలని ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా చైర్మన్ కృష్ణమోహన్, ఏపీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు తెలిపారు. స్థానిక ఎపిఆర్ఎస్ఎ భవన్‌లో ఆదివారం ప్రకాశం జిల్లా స్థాయి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ ఆదివారం జరిగింది. సభకు ప్రకాశం జిల్లా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి జిల్లా చైర్మన్ పొణ్ణం వేణు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీ జెఎసి అమరావతి ప్రకాశం జిల్లా శాఖ చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగి ప్రభుత్వాన్ని మెప్పించి సమస్యలు పరిష్కరించుకోవాలని, జిల్లాలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ సంఘటితం కావాలన్నారు. ఏపీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

రాష్ట్ర స్థాయిలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో విజయవాడ లో నవంబర్ నెలలో జరిగే రాష్ట్ర స్థాయి మహాసభకు 26 జిల్లాల నుంచి ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం జెఏసి కొత్త కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాపట్ల అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన కృషి

- పట్టణంలో రోడ్లకు మహర్దశ
- రహదారులకు ఇరువైపులా గ్రీన్‌జోన్లు..
- బౌడా వైస్ చైర్మన్ భాను ప్రతాప్ వెల్లడి..

ప్రజాశక్తి-బాపట్ల

అందమైన నగరంగా బాపట్ల అవిష్కృతమవుతోందని, జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకున్న బాపట్ల పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధమైన కషి జరుగుతోందని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(బౌడా) వైస్ చైర్మన్ బాపట్ల మున్సిపల్ సెలక్షన్ గ్రేడ్ కమిషనర్ ఎ.భానుప్రతాప్ తెలిపారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా బాపట్ల పట్టణం ఇప్పుడు ఒక అందమైన నగరిగా రూపుదిద్దుకుంటుందంటున్న ఆయనతో 'ప్రజాశక్తి' ముఖాముఖి..

ముఖాముఖి

బౌడా పరిధిలో ఒక చక్కటి ప్రణాళికతో అభివద్ధి జరుగుతుంది. బాపట్ల, రేపల్లె పట్టణాలతో పాటు బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం, నగరం, నిజాంపట్నం, రేపల్లె, చెరుకుపల్లి, భట్టిప్రోలు, వేమూరు, కొల్లూరు, చుండూరు, అమతలూరు మండలాలు ఈ అథారిటీ పరిధిలో ఉన్నాయి. దీని పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో 16 వేల గహాలు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి లభించింది. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని దక్కించుకున్న బాపట్ల పట్టణంలో జనాభా సంఖ్య లక్షకు పైగా చేరింది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా బాపట్ల పట్టణం ఇప్పుడు ఒక అందమైన నగరిగా రూపుదిద్దుకుంటోంది. తాను ఇక్కడ బాధ్యతలు చేపట్టాక రూ.25 కోట్లకు పైగా ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. మరికొన్ని అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. అందమైన రోడ్ల నిర్మాణాలు ఈ పట్టణానికి ఒక సరికొత్త శోభను తెచ్చాయి. పట్టణంలో రహదారుల విస్తరణలో కొంతమేర ఆటుపోట్లు ఎదురైనప్పటికీ ప్రజానీకానికి రోడ్ల విస్తరణ ద్వారా మంచి వెసులుబాటు కలిగింది. పట్టణంలో రథం బజార్, వ్యవసాయ కళాశాల రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, జిబిసి రోడ్డు, శివాలయం వీధి, టీచర్స్ కాలనీ రోడ్లకు మోక్షం కలిగింది. పురవీధులు జిల్లా కేంద్రానికి తగ్గ రీతిలో సువిశాలంగా రూపుదిద్దుకొని విశాలంగా కనిపిస్తున్నాయి. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా పట్టణ ప్రజలకు మరిన్ని సేవలు అందబోతున్నాయి. భవిష్యత్తులో చేపట్టే అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

రోడ్లకు మహర్దశ

దశాబ్దాల తరబడి ఎటువంటి అభివృద్ధికి నోచుకోని అనేక రోడ్లకు మహర్దశ కలిగింది. పురాతనమైన భవనాల యజమానులు స్వచ్ఛందంగా తొలగించుకొని రోడ్ల విస్తరణకు సహకరించారు. ఫలితంగా పట్టణంలో అందమైన రోడ్లు రూపుదిద్దుకున్నాయి. నిత్యం జనం రద్దీతో ఉండే అనేక ప్రాంతాలకు విశాలమైన రోడ్ల ద్వారా సులువైన వెసులుబాటు లభించింది. బాపట్ల జిబిసి రోడ్డు విస్తరణ కోసం రూ.53 కోట్లతో చేపట్టిన పనులు తుది రూపానికి చేరుకున్నాయి. బాపట్ల జిల్లా కేంద్రంలో 216 జాతీయ రహదారి జిబిసి రోడ్డు విస్తరణ కోసం రూ.53 కోట్లతో చేపట్టిన విస్తరణ పనులు తుదిరూపు దిద్దుకుంటున్నాయి. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నుండి మార్కెట్ యార్డు వరకు ఏడున్నర కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ చేపట్టాం. 80 నుండి 100 మీటర్ల వెడల్పున ఈ జాతీయ రహదారి పాత బస్టాండ్ నుండి గడియార స్తంభం వరకు 80 అడుగుల విస్తరించాం. అయితే రహదారి విస్తరణకు కొన్ని ప్రదేశాల్లో దుకాణాలు పూర్తిగా తొలగించాల్సిన పరిస్థితి ఎదురుకావడంతో ఉపాధి కోల్పోతామన్న వ్యాపారులు ఆందోళనతో 70 అడుగులకు తగ్గించాం. డి.ఎం.పల్లి నుంచి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వరకు వంద అడుగుల విస్తరించాం. ఇక్కడ రోడ్లకు ఇరువైపుల ఉన్న ఆక్రమణలను తొలగించాం. పట్టణంలోని రోడ్లతో సంబంధం లేకుండా బాపట్ల శివారు నుంచి బైపాస్ నిర్మాణం దాదాపు పూర్తయింది. బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు రహదారిని 90 అడుగుల వెడల్పు విస్తరించారు. 130 అడుగుల వరకు ప్రభుత్వ భూమి సేకరిస్తున్నారు.

గ్రీన్ జోన్లు ఏర్పాటు

పట్టణంలో ఇరువైపులా గ్రీన్ జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా పది వరకు గ్రీన్ జోన్లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. బాపట్ల పట్టణంలోని పాడిసన్ పేట, మూలపాలెం రోడ్డు, బేతని కాలనీలోని జగనన్న ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ఆయా కాలనీల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాం. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అభివృద్ధికి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా సంపూర్ణ సహకారంతో పట్టణాన్ని, బౌడాను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.